# త్వరలో చిలకమర్రి నరసింహాకు తీపి కబురు

**- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి చిలకమర్రి నరసింహా**

**- తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాము మాదిగ**



సీఎంతో మాట్లాడుతున్న చిలకమర్రి నరసింహా

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 5, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదివారం హాజరయ్యారు. కలెక్టరేట్‌లో అధికారులతో, రాజకీయ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిలకమర్రి నరసింహాను చూడగానే వేదిక మీదకు పిలిచి, ఆత్మీయంగా పలకరించి, కొంచెం సేపు మాటామంతి కలిపారు. 2001 నుంచి నేటి వరకు టీఆర్ఎస్ పార్టీలో చిలకమర్రి నరసింహా స్టేట్ జనరల్ సెక్రెటరీగా, అధికార ప్రతినిధిగా, కేసీఆర్‌కు నమ్మిన బంటుగా పార్టీకి, ప్రజలకు సేవ చేసిన వ్యక్తి చిలకమర్రి నరసింహా అని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుకునే విధంగానే చిలకమర్రి నరసింహా త్వరలో గౌరవ పదమైన హోదాలో మన ముందుకు రాబోతున్నాడని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాము మాదిగ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దొమ్మటి శివకుమార్‌మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములుమాదిగ, తెలంగాణ దండోరా స్టూడెంట్ ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్ మీసాల ఎల్లేష్, సంతోషం వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మధ్య వారధిగా చిలకమర్రి నరసింహా ఉన్నారని, కేసీఆర్ ఆశీస్సులతో దళిత బహుజనులకు సేవ చేయడానికి మా ముందుకు వస్తున్న చిలకమర్రి నరసింహాన్న గారికి తొందరగా ఉన్నతమైన పోస్టు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, తెలంగాణ దండోరా రాష్ట్ర నాయకులు కోరారు.

# కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి

**- 82 వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్లు**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించి మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, పాల్గొన్న జిల్లా అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 5, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 82మంది తమ వినతులు, ధరఖాస్తులు, ఫిర్యాదులు అందినట్లు వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ల నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ప్రజావాణిలో వచ్చిన వాటిని పరిష్కరించటానికి చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండ వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పరిష్కరించటానికి కృషి చేయాలని జిల్లా సంబంధిత అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్లు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమస్యలతో రావటం జరుగుతుందని పెండింగ్‌లో పెట్టకుండా వాటిని పరిష్కరించాలన్నారు. ప్రజావాణి ద్వారా మరింత సేవలు అందించాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వారితో పాటు జిల్లాలా ఆఫీసర్ చంద్రావతి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# ఎంపిపి ఫిర్యాదుతో వెంఛర్, భూముల పరిశీలన

**-పాల్గొన్న ఎంపిపి ఎల్లుబాయిబాబు**

**శామీర్‌పేట, డిసెంబరు 5, ప్రభాతవార్త**

శామీర్‌పేట సమీపంలోని సిలబ్రిటీ హోమ్స్‌లో గల భూములలో అనుమతులు లేకుండ అక్రమ నిర్మాణాలు, రోడ్ల నిర్మాణాలు, వెంఛర్లు జరిగాయని ఇటీవల శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు డిపిఓకు ఫిర్యాదు చేయటంతో దీనికి శామీర్‌పేట ఎంపిఓ సునిత సందర్శించి విచారణలో భాగంగా పరిశీలించారు. సోమవారం శామీర్‌పేట గ్రామ సర్పంచు వి.బాలమణి, పంచాయతీ కార్యదర్శితో పాటు ఆమె విచ్చేసి ఆ భూములను, రోడ్ల ఏర్పాటును ఎంపిఓ సునిత పరిశీలించారు. దీనికి సంబంధించి పూర్తి విచారణ చేసి నివేధిక పై అధికారులకు పంపిస్తామన్నారు. విచారణ సమయంలో అక్కడే వారితో ఉన్న శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు మాట్లాడుతూ సిలబ్రిటీ హోమ్స్‌లో గల భూములలో అవతవకలు, అక్రమంగ వెంఛర్లు నిర్మాణాలు, రోడ్ల ఏర్పాటు జరిగినట్లు విమర్శించారు. సమగ్ర విచారణ జరపాలని ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు ఎంపిఓకు సూచించారు.

# వేళ్లూనుకున్న అవినీతి

**-తాండూరులో ఏసిబి బిగ్ బ్రేక్**

**-తీరు మారని అధికారులు**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** కాసుల కోసం కక్కుర్తి పడుతున్న అవినీతి అధికారులను మార్చడం అంత సులువు కాదనిపిస్తోంది.ప్రభుత్వ శాఖల్లో కొంతమంది అధికారులు లంచం లేనిదే ఫైళ్లు ముందుకు కదలనీయడం లేదు.మరి కొందరు ఒక్క సంతకం పెట్టాలంటే వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నారు.మధ్యవర్తులను నియముచుకుని దర్జాగా లంచావతారం ఎత్తారు.తరచూ ఏసిబి అధికారులు దాడులు నిర్వహించిన లంచగొండి అధికారుల్లో మార్పు కనిపించడం లేదు.దాడులు జరిపిన తర్వాత రెండు,మూడు రోజులు లంచాలు ముట్టబొమని ప్రకటించే ఈ అధికారులు కొద్ది రోజులకు షరా మామూలుగా మారుతున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎసిబికి చిక్కన తాయిలాలు లేవని సమాచారం.అవినీతి అధికారులు,ఉద్యోగుల ఫైల్‌ను సిఎం కెసిఆర్ పట్టించుకోవడం లేదని అధికార వర్గాలే అంటున్నా వారి ప్రవర్తనలో మార్పు రావడం లేదు.వేలకు వేల రూపాయల వేతనాలు తీసుకుంటున్న తమ ఆఫీసుకు వచ్చే ప్రజలను జలగలా పీడిస్తున్నారు. అవినీతికి అధికంగా ఆస్కారం ఉన్న ప్రభుత్వ శాఖల్లో ప్రధానంగా రిజిస్ట్రేషన్లు,రెవెన్యూ ,పోలీసు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ,విద్యుత్ సంస్థ తదితరవి ఉన్నాయి.సామాన్య ప్రజలే కాకుండా తమ వద్దకు వచ్చే వారిని వదిలి పెట్టడం లేదని సర్వత్ర ఆరోపణలు ఉన్నాయి.రెండు నెలలు క్రితమే తాండూరు నియోజకవర్గం యాలాల మండల సహాయ ఇంజనీరును హైదరాబాద్‌లో ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న సంఘటన మరువక ముందే సోమవారం తాండూరులో సబ్‌రిజిస్ట్రార్ 50 వేల రూపాయల లంచం తీసుకుంటు పట్టుబడ్డారు.అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకుడు స్వయంగా ఎసిబిని ఆశ్రయించి తన గోడు వినిపించారు.సదరు అధికారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం వివిధ ప్రభుత్వ శాఖలకు వణుకు పుట్టించింది.తరచూ ఎసిబి రైడ్స్ జరుగుతున్న కొంతమంది అధికారులు లంచలకు రుచిమరిగి తమ బాధ్యతలను విస్మరిస్తున్నారు.ఇలాంటి రైడ్స్ లంచావతారులకు గుణపాఠంగా నిలుస్తున్నా వేళ్లనుకున్న అవినీతిని కూకటి వేళ్లలో పెకిలించడం ఇప్పట్లో సాధ్యం కాదని చెప్పవచ్చు

# లియోనియా కార్మికుల భద్రతకు ప్రభుత్వం చొరవచూపాలి

**-కార్మికులకు అండగా సిపిఐ**

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు**

**-లియోనియాలో ఎఐటియుసి లియోమెరిడియన్‌ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం ప్రారంభం**



శామీర్‌పేట సమీపంలోని లియోనియా రిసార్టు కార్మికుల ఎఐటియుసి సమావేశంలో ఐక్యతను చాటుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, యూనియన్ గౌరవాధ్యక్షులు ఎన్.బాలమల్లేశ్, జిల్లా సిపిఐ కార్యదర్శి సాయిలుగౌడ్, పలువురు నాయకులు, కార్మికుల దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 5, ప్రభాతవార్త**

లియోనియా కార్మికుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని, కార్మికులకు అండగ సిపిఐ ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు పేర్కొన్నారు. ఒక వ్యక్తి వల్ల అతిపెద్ద సంస్థగా ఉన్న లియోనియా కార్మికుల పరిస్థితి అయోమయంగ మారిందని కార్మికుల విషయంలో ప్రభుత్వం స్పందించకుంటే సిపిఐ పోరాటాలు చేస్తుందని, కార్మికులకు పూర్తి అండగ సిపిఐ ఉంటుందన్నారు. సోమవారం సాయంత్రం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ పరిధిలో ఉన్న లియోనియా రిసార్టులో ఎఐటియుసి కార్యాలయాన్ని ఆయన విచ్చేసి ప్రారంభించారు. ఎఐటియుసి ఎంప్లాయిస్ యూనియన్ జెండాను ఆయన ఆవిష్కరించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు మాట్లాడుతూ అతిపెద్ద సంస్థగా రాణించి పాత యాజమాన్యం వైఫల్యంతో ప్రస్తుతం బ్యాంకర్ల చేతిలోకి వెళ్లిందని కార్మికుల పరిస్థితి దయనీయంగ మారిందని అన్నారు.వేలాది మంది కార్మికులు పనిచేస్తుండగ ఒక దామోద్‌రెడ్డి అనే వ్యక్తి నిర్వాహకం వల్ల కార్మికులు వందలాది మంది రోడ్ల పాలు అయ్యారని ఆయన అన్నారు. కార్మికుల కోసం తాను వచ్చినట్లు కార్మికుల బతుకులు బాగుండాలని, ఈ బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలన్నారు. లేదంటే సిపిఐ భద్రతకు చర్యలు తీసుకుంటుందన్నారు. 1800వందల మంది కార్మికులు పనిచేసే వారని, ప్రస్తుతం 500మంది మాత్రమే కార్మికులు పనిచేస్తున్నారని, కార్మికులకు న్యాయం జరిగే విధంగ కృషి చేస్తానన్నారు. లియోనియా రిసార్టు విషయంలో అధ్యయనం చేసి కార్మికుల హక్కుల సాధనకు తాను కృషి చేస్తానని సాంబశివరావు పేర్కొన్నారు. లియోనియాలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం జరిగే విధంగ కృషి చేస్తానని సిపిఐ అండగ ఉంటుందన్నారు. లియోనియాలో ఎఐటియుసి గౌరవాధ్యక్షులు ఎన్.బాలమల్లేశ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించటానికి ఎఐటియుసి కృషి చేస్తుందన్నారు. కార్మికులకు సిపిఐ ఎర్రజెండా అండగా ఉంటుందన్నారు. కార్మికులను వేధింపులకు గురిచేస్తున్న దామోదర్‌రెడ్డి అనే అతనిపై పోలీసులుకు పలు సార్లు ఫిర్యాదు చేశామని, వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. లియోనియా కార్మికుల హక్కుల సాధనకు కృషి చేస్తానని బాలమల్లేశ్ స్పష్టం చేశారు. లియోనియాలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి యూనియన్ ఆఫీస్ ప్రారంభించుకోవటం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, సిపిఐ, ఎఐటియుసి జిల్లా నాయకులు శంకర్‌రావు, పి.శంకర్, జె.లక్ష్మి, స్వామి, రాములుగౌడ్, వెంకట్‌రెడ్డి, జయచంద్ర, యాదయ్య, సహదేవ్, ధర్మేంద్ర, కృష్ణమూర్తి, సత్యప్రసాద్, కిషన్, వెంకటాచారి, దామోదర్, లియోనియా యూనియన్ అధ్యక్షులు కెఆర్‌కె,పలువురు నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**-వెయ్యి కోట్ల నిధులతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**-రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు**

**-కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసిన వడ్డెరలు**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేసిన వడ్డెర సంఘం నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 5, ప్రభాతవార్త**

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని, వెయ్యి కోట్ల నిధులతో వెడ్డర కార్పొరేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు,చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి అయిలమల్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు వడ్డెరలు నిరసనలు తెలిపి ధర్నా చేసి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు,చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి అయిలమల్లు మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చి 75సంవత్సరాలు గడిచినా వడ్డెరల పరిస్థితి స్థితిగతులు మాత్రం మారటం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులాన్ని గుర్తించి న్యాయబద్ధంగ రావాల్సిన హక్కులను అందించాలన్నారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెరల స్థితిగతులపై చర్చించి వడ్డెరలను బిసిల నుంచి తొలగించి ఎస్టీ జాబితాలో చేర్చాలని అన్నారు. వడ్డెర కార్పోరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించాలన్నారు. వడ్డెర విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. వడ్డెర కాంట్రాక్టుల్లో ప్రభుత్వ పనుల్లో 20శాతం ఇఎండి లేకుండా కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మృతిచెందిన వారికి 20లక్షల రూపాయలు, గాయపడిన వారికి 10లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. వడ్డెర జనాబా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవులను వడ్డెరలకు కేటాయించాలని ఆయన కోరారు. వడ్డెరలకు కమ్యూనిటీహాల్స్‌ను నిర్మించాలన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను వడ్డెరలకు కేటాయించాలని మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తారి గణేశ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శివరాత్రి ఉమ, మేడ్చల్ జిల్లా గౌరవాధ్యక్షులు కొడదల వెంకటేశ, అధ్యక్షులు ఇరగదిండ్ల తిరుపతి, గిరిశెట్టి రాజు, డి.రాజేశ్, కె.కనకరాజు, ఎత్తారి శ్రీను, బి.మల్లేశ్, ఇ.రవి, ఎ.రమేశ్, కె.వెంకటేశ్, ఎ.సురేశ్, పరశరామ్, కె.నర్సింహ్మ, పి.నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులను కట్టడి చేయనీ ఖాకీలు

**-కాంగ్రెస్ ధర్నాలో లాఠీ-చార్జ్..**



లాఠీచార్జి చేసి చెదరగొడుతున్న పోలీసులు

**వికారాబాద్, డిసెంబర్ 05, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం కాంగ్రెస్ పార్టీ మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యతిథిగా టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఇందులో భాగంగా వికారాబాద్ డీఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. మొదటగా కలెక్టర్ కార్యాలయ ప్రవేశ ద్వారం గేటును మూసివేసి గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ధర్నా కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి తన ఉపన్యాసాన్ని ముగించుకుని, జిల్లా కలెక్టర్ నిఖిలకు వినతిపత్రం ఇచ్చేందుకు కలెక్టర్ కార్యాలయం లోపలికి వెళ్ళారు. రేవంత్‌రెడ్డి వెంట మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డిలు ఇతర ముఖ్య నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు కలెక్టర్ చాంబర్ వైపు వెళ్ళారు. పోలీసులు ఒక్కసారిగా కలెక్టర్ కార్యాలయ ప్రవేశ ద్వారం గేటు తెరవడంతో ధర్నాకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలెక్టర్ చాంబర్ వైపు దూసుకువచ్చారు. దీంతో చేసేదేమి లేక పోలీసులు వారిని చెదరగొట్టేందుకు లాఠీ చార్జి చేశారు. కొందరు కాంగ్రెస్ నాయకులు పోలీసుల తీరును తప్పు పడుతూ అక్కడే భీష్మించుకు కూర్చోవడంతో ఒక్కసారికి పరిస్థితి అదుపు తప్పినట్లు అగుపించింది. లోపలికి వెళ్ళిన రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్‌లు తిరిగి వచ్చి పార్టీ శ్రేణులను సముదాయించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ముందస్తుగాను ప్రవేశ ద్వారం గేటు తీయకుండా కట్టడి చేసి ఉంటే పోలీసుల లాఠీలకు పని వచ్చేది కాదని పలువురు నాయకులు పేర్కొంటున్నారు.

## సమర్థవంతమైన నాయకత్వం ఉంటేనే కొడంగల్ అభివృద్ధి

**-టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

**దౌల్తాబాద్,డిసెంబర్ 5,ప్రభాతవార్త:** కొడంగల్ నియోజకవర్గాన్ని కేటీఆర్ దత్తత తీసుకొని ఇక్కడికి ఎందుకు రావడంలేదని కొడంగల్ ప్రజల సమస్యలు పట్టించుకోకుండా గాలికి వదిలేశాడని,సమర్థవంతమైన నాయకత్వంఉంటేనే నియోజక వర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ చీఫ్, మల్కాజ్‌గిరి ఎంపీ రేవంత్‌రెడ్డి అన్నారు.కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలంలో ఆదివారంరోజు రాత్రి ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా..నియోజకవర్గ అభివృద్ధిపై ఎంపీ రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ...ఎనిమిది మండలాలు ఉన్న వనపర్తిని ప్రభుత్వం జిల్లాగా మార్చినప్పుడు తక్షణమే కొడంగల్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని,కృష్ణ–వికారాబాద్ రైల్వేలైన్‌ను చేపట్టాలని, నియోజకవర్గంలో అపార సున్నపు గనులు ఉన్నందున నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకై సిమెంట్ ఫ్యాక్టరి ఏర్పాటు చేయాలని,దౌల్తాబాద్,బొంరాస్‌పేట్ మండలాల్లో జూనియర్ కాలేజీలను వెంటనే ప్రారంభించాలని,కొడంగల్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలలోనైనా స్థానిక ఎమ్మెల్యే తన వాణి వినిపించి,దత్తత తీసుకున్న కేటీఆర్‌ను కొడంగల్‌కు రప్పించి సమస్యలను సాధిస్తే అఖిలపక్ష నేతలతో కలిసి ఎమ్మెల్యేను సన్మానిస్తామని ఎంపీ రేవంత్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రావు,బోడివెంకట్‌రెడ్డి,సత్యపాల్,వీరన్న,నర్సింగ్‌భాన్‌సింగ్,వెంకట్రాములు,రాజశేఖర్‌రెడ్డి,కొటంరాములు,పార్టీనాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గోన్నారు.

# మల్లాపూర్‌లో రోడ్ల ఆక్రమణలు తొలగించాం

**కొత్తూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ రోడ్లు ఆక్రమణకు గురవుతున్న వ్యవహారంపై సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు, పాలక వర్గానికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన కూడా వారు ఎటువంటి దిద్దుబాటు, రక్షణ చర్యలను చేపట్టకపోవడంతో తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మల్లాపూర్ గ్రామస్థులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌తో పాటు ఇతర సంబంధిత అధికారులకు కూడా లిఖితపూర్వక ఫిర్యాదులు అందజేశారు. దీంతో నిదానంగా స్పందించిన గ్రామస్థాయి అధికారులు కబ్జాలను తొలగించినట్లు తెలిపారు. మల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఓ వెంచర్ స్థలంలో ప్రభుత్వ రోడ్లను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకున్నామని, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణి స్పష్టం చేశారు. ఇటీవలే ఈ స్థలాన్ని కొందరు కబ్జా చేసి అందులో రాళ్లు పాతిన విషకయం వాస్తవమేనని అయితే గ్రామస్థులు, రైతుల ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరించి అక్రమణలను తొలగించి రాళ్లను కూడా తీసివేశామని తెలిపారు. ఇప్పుడు ఏలాంటి ఆక్రమణలు అక్కడ లేవని తెలిపారు. సాయిరెడ్డి అలియాస్ శ్రీపతిరావు వ్యక్తి ఈ కబ్జాలకు పాల్పడినట్లు గ్రామస్థులు ఉన్నతాధికారులకు పంపించిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెం.28, 29లలో గల భూమిలో 2008 సంవత్సరంలో రియల్ వెంచర్ ఏర్పాటు చేశారుసవేరా గెలాక్సీ ఎన్‌ఆర్ఐ సిటీ పేరిట వెంచర్ ఏర్పాటు చేశారు. ఇందులో 10శాతం భూమిని ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ కూడా చేశారు. అదేవిధంగా డీటీసీపీ లేఅవుట్ ప్రకారం 50ఫీట్ల రోడ్లతో పాటు 40పీట్ల రోడ్డు ఉన్నాయి. తాజాగా ఈ రోడ్లను కొంతమంది వ్యక్తులు కబ్జా చేసినట్లు మల్లాపూర్ గ్రామస్థులు, రైతులు జిల్లా కలెక్టర్‌తో పాటు డివిజనల్, మండల స్థాయి అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.



కబ్జా రాళ్లను తొలగిస్తున్న అధికారులు

# ఘట్‌కేసర్ సమగ్రాభివృద్ధికి సహకారం అందిస్తా : లక్ష్మణ్

**-అభివృద్ధి పనులకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపండి -ఘట్‌కేసర్‌లో ఎంపీ లక్ష్మణ్‌కు ఆత్మీయ సన్మానం -పార్టీలకతీతంగా ప్రజలకు సేవలందించాలి**



ఘట్‌కేసర్‌లో జరిగిన ఆత్మీయ సనా ్మన కార్యక్రమంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్ ( లక్ష్మణ్‌కు సత్కారం)

**ఘట్‌కేసర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** జన్మనిచ్చిన గడ్డ ఘట్‌కేసర్‌ను ఎప్పటికి మరువలేనని రాజ్యసభసభ్యులు డాక్టర్ కోవ లక్ష్మణ్ అన్నారు. ఘట్‌కేసర్‌లోని డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో రాజ్యసభసభ్యులు, ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు, పార్లమెంటరీ బోర్డుసభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్‌కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయనకు నాయకులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా లక్ష్మణ్‌ను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అంతకుముందు లక్ష్మణ్ గురుకుల్ విద్యాసంస్థను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన కులసంఘాల నాయకులు వేర్వేరుగా వచ్చి ఆయనను సత్కారం చేశారు. సహకార సంఘం చైర్మ న్–మాజీ సర్పంచ్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివా సుగౌడ్‌ల అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈసభలో పలువురు నాయకులు మాట్లాడుతూ స్థానిక సమస్యలను పరిష్కరించాలని లక్ష్మణ్‌కు విజ్ఞప్తి చేశారు. గురుకుల్ అభివృద్ధి, ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల, నవోదయ విద్యాలయ, ఎంఎంటీఎస్ తదితర విషయాలను ఎంపీ దృష్టికి తీసుకువ చ్చారు. ఈసందర్భంగా ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ డబ్బులతోనే కాకుం డా సేవాదృక్పథంతో ప్రజలకు సేవలు అందించాలన్నారు. సమాఖ్య స్ఫూర్తితో స్థానిక సంస్థలకు నిధులు, విధులు కల్పించాల్సి ఉంటుంద న్నారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ అభివృద్ధికి, రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు నిలిపేవిధంగా, జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటు, ఎంఎం టీఎస్ సేవలపై అధికారులతో చర్చించి మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తామని తెలిపారు. తనకు జన్మనిచ్చిన గడ్డను ఎప్పటికి మరువలేనని గట్టుమైసమ్మ తల్లి ఆశీస్సులతో సామాన్య కార్యకర్త నుంచి ఎంపీ స్థాయికి ఎదగానని పేర్కొన్నారు. ఎంపీ లాడ్స్ నిధులు 85 శా తం ఉత్తర్‌ప్రదేశ్‌లో మిగతా 15 శాతం ఘట్‌కేసర్‌కు కేటాయించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని హమీ ఇచ్చారు. గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నేరుగా నిధులు ఇస్తుందన్నారు. చర్లపల్లి తర్వాత ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పెద్దగా అభివృద్ధి చెందే ఆస్కారముందన్నారు. అభివృద్ధి పనుల కోసం ప్రజాప్ర తినిధులు అవసరమైన ప్రతిపాదనలు పంపితే కేంద్రం నుంచి మంజూరు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గురుకుల్‌లో 26 ఎకరాల భూములపై సుప్రీంకోర్టులో కేసు ఉందని ప్రభుత్వం నిర్ణయం తీసుకొని జూనియర్ కళాశాల ఏర్పాటుపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నవోదయ, సైనిక్ స్కూళ్లకు సిఫార్సులు చేస్తే మంజూరుకు తన వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లో విద్య ఉపాధ్యాయులు, స్నేహితులతో అనుబంధాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బిజెపి గిరిజనమోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు నానావత్ బిక్కు నాయక్, బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, గుండ్ల అంజనేయులు, జిలా ్ల అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఇంచార్ జ అమరం మోహన్‌రెడ్డి, మాజీ ఎంపిపి బండారి దాసుగౌడ్, మండల రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, కడుపొల్ల మల్లేశ్, కోఆప్షన్‌సభ్యురాలు బొట్టు అరుణ, ఎంపిటిసి సభ్యులు కొమ్మిడి శోభారాణి దామోదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎన్‌బిఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, టీజేఎస్ రాష్ట్ర నాయకులు మారం లక్ష్మారెడ్డి, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, మండల కాంగ్రెస్ అద్యక్షులు కర్రె రాజేశ్, మండల టిడిపి అధ్యక్షుల వేముల సంజీవగౌడ్, సహకార సంఘం మాజీ అధ్యక్షులు సార శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, డిపిఎస్ డైరక్టర్ రఘు, సోసైటీ మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, రిటర్డ్ టీచర్ వి.వెంకట్‌రాంరెడ్డి, నాయకులు బండారి పట్టాబిగౌడ్, చేపూరి బ్రహ్మం, కాలేరు సురేందర్, ఎదుగని శ్రీరాములు, మచ్చ సుధాకర్, కొంతం రాంరెడ్డి, సుధాకర్, రామకృష్ణయాదవ్, కడప ఈశ్వర్, శిష్టా సూర్యనారాయణరావు, బచ్చు ప్రమోద్‌గుప్త, గడిల సంజీవరెడ్డి, బర్ల రాధాకృష్ణ, మామిండ ముత్యాలుయాదవ్, అబ్దుల్‌అజీజ్, బొట్టు కృపానిధి, బర్ల హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- మంత్రి మల్లారెడ్డికి వినతి



పోచారం మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సిహెచ్. మల్లారెడ్డికి మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు సోమవారం వినతి పత్రం అందజేశారు. నిధుల కొరతతో పోచారం మున్సిపల్ అభివృద్ధి కుంటు పడిందని మంత్రితో తెలిపారు. మున్సిపల్‌కు రావాల్సిన నిధులు అయిన ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్‌ర రెడ్డితో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, సిహెచ్. రాజశేఖర్, బి. హరిప్రసాద్‌రావు, బి. వెంకటేశ్ గౌడ్, రవీందర్, నాయకులు సామల బుచ్చిరెడ్డి, ఎ. బాల్‌రెడ్డి, శేఖర్ ముదిరాజ్, నర్రీ కాశయ్య, ఎ. నర్సింహ, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ట్రాన్స్‌జండర్లను, సెక్స్‌వర్కర్లను ఓటరుగా నమోదు చేయించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి ఛాంబర్‌లో అధికారులతో మాట్లాడుతున్న దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 5, ప్రభాతవార్త**

ట్రాన్స్జండర్లను, సెక్స్ వర్కర్లను ఓటరుగా నమోదు చేయించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో జిల్లా సంక్షేమ అధికారులతో స్వీప్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 18సంవత్సరాలు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. ఈ నెలలో నాలుగు రోజుల పాటు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. సంక్షేమ అధికారులు, క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్‌మూర్తి, జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు, సహాయ సంక్షేమ అధికారి పావని, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### తలకొండపల్లి మండలంలో మృత్తిక దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి నిర్మల

**తలకొండపల్లి డిసెంబర్5,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలోని రాంపూర్,వెల్జాల చుక్కాపూర్,గట్టుఇప్పలపల్లి ,చుక్కాపూర్ ,పడకల్ ,తలకొండపల్లి రైతు వేదికలలో ప్రపంచ మృతిక దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఆ క్లస్టర్ పరిధిలోని సర్పంచ్‌లు,ఎంపిటిసిలు రైతుబంధు అధ్యక్షుడు రైతులు పాల్గొన్నారు.ఈ మృత్తిక దినోత్సవం పురస్కరించుకొని రైతులకు మట్టి నమూనాలు సేకరించడం మట్టి పరీక్షల నిర్వహణ,మట్టిలో లోపాల సవరించుట గురించి ఎలాంటి యాజమాన్య పద్ధతులు పాటించాలని పచ్చిరొట్ట ఎరువుల వాడకం ఫాస్ఫరస్ బ్యాక్టీరియా వాడకం వేరుశనగలు పంటలో జిప్సం వాడకం మరియు దాని ఉపయోగాలను వివరించారు.రాంపూర్ రైతు వేదికలో తలకొండపల్లి ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి,ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి,రైతుబంధు కో ఆర్డినేటర్ యాదయ్య, వ్యవసాయ అధికారి రాజు,వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల్,రైతులు పాల్గొన్నారు.చుక్కాపూర్ రైతువేదికలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి యాదయ్య,తలకొండపల్లిలో సర్పంచ్ లలిత,గట్టిఇప్పపల్లిలో సర్పంచ్ జయమ్మ,వెల్జాల్‌లో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపిపి,ఎంపిటిసి అంబాజీ వ్యవస్యా విస్తరణ అధికారులు ,శ్రీనాత్ విజయ్,శ్రీకాంత్,నిఖిల్ ,ప్రశాంత్,నికిత,జిల్లా వ్యవసాయ కార్యాలయం నుంచి కేటాయించిన వ్యవసాయ అధికారులు జోష్న ,కవిత,తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూసార యాజమాన్యం పాటించాలి : కొంతం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** రైతులు సేంద్రీయ ఎరువులు వినియోగించాలని మండల రైతుబంధు సమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని రైతువేదికలో సోమవారం ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజా ప్రతినిధులు, రైతుబంధుసమితి సభ్యులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మండల వ్యవసాయ విస్తరణాధికారి సురేశ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసదస్సులో ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా రైతుబంధుసమితి సభ్యులు దొంకెన బిక్షపతిగౌడ్, చిలుగూరి మంకయ్య, సహకార సంఘం వైఎస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి, సర్పంచ్ కాలేరు సురేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పంటలసాగులో నేత ప్రాముఖ్య, పోషక నిల్వల యాజమాన్యంపై వివరించారు. మట్టినమునాల సేకరణ ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం పాటించాలని, పచ్చిరొట్ట సాగు ప్రోత్సాహకం, జీవిన ఎరువులై ఫాస్ఫా బాక్టీరియా ఎరువు వాడంపై రైతులకు తెలియజేశారు. అనంతరం రైతు భానుక రాజు పొలంలో మట్టి నమునాలను వారు పరిశీలించారు. ఎదులాబాద్, మాదారం గ్రామాల రైతుబంధుసమితి సమన్వయకర్తలు కొమిరెడ్డి ఇంద్రారెడ్డి, బుచి ్చరెడ్డి, మండల సభ్యులు నారాయణ, సహకార సంఘం డైరక్టర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, రైతుబంధుసమితి సభ్యులు, రైతులు సింగారం సుక్కయ్య, సత్యనారాయణ, శ్రీను, నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతి, సంతోష్‌రెడ్డి, లింగం, నాగరాజు, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎదులాబాద్ రైతువేదికలో మాట్లాడుతున్న ఆర్‌బిఎస్ సమన్వయకర్త అంజిరెడ్డి

# రైతు వేదికలో ప్రపంచ మృత్తిక దినోత్సవం

-పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య

**శామీర్‌పేట, డిసెంబరు 5, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండల రైతు వేదికలో ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం జరిగింది. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య పాల్గొన్నారు. సోమవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ చౌరస్తా వద్ద గల రైతువేదికలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య మాట్లాడుతూ ప్రతి రైతు పొలం ఆరోగ్యంగ ఉండేలా చూసుకోవాలన్నారు. మట్టి పరీక్షలు చేసి భూమిలో గల పోషక విలువలు తెలుసుకుని పెట్టుబడిని తగ్గించాలన్నారు. సేంద్రీయ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు వాడి నేల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. దీనికి సంబంధించి వ్యవసాయ అధికారులకు పలు సూచనలను ఆయన చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు నందారెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, డిఎఒ మేరిరేఖ, డిహెచ్ఎస్ఒ నీరజగాంధీ, డిజిడబ్ల్యుఒ రేవతి, మండల రైతు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, సర్పంచు కుమార్‌యాదవ్, ఎంపిటిసి అశోక్, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, డైరక్టర్లు, ఉపసర్పంచు, రైతుబంధు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**-ప్రోటోకాల్ పాటించలేదని ఎంపిపి ఆందోళన**

**-కంట తడిపెట్టిన వైనం**

అలియాబాద్ చౌరస్తా వద్ద జరిగిన ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం కార్యక్రమంలో అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు ఆందోళన వ్యక్తం చేసి కంట తడిపెట్టారు. ఈ సమావేశంలో తనకు మాట్లాడటానికి ప్రాధాన్యత ఇవ్వకపోవటం పట్ల అధికారులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసి కలతచెంది కంట తడి పెట్టారు. మండలానికి ప్రధమ పౌరురాలుగ ఉంటే తనకు అందరు మాట్లాడుతారు..తనకు అవకాశం ఇవ్వలేదని ఎందుకు పిలిచారని అధికారులను ప్రశ్నించారు. దీనికి డిఎఒ మేరిరేఖ ఇక ముందు అలా జరగకుండ చూస్తామని క్షమాపణ చెప్పటం జరిగింది. ప్రోటోకాల్ పాటించటం లేదని ఎంత వరకు న్యాయమని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యకు వివరించారు. ఇక ముందు అలా జరగకుండ చూడాలన్నారు. రైతులను అధికారులు చైతన్యం చేయాలన్నారు.



శామీర్‌పేట మండల రైతువేదికలో ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు నందరెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, తదితరులు

# ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్
- ఛలో కలెక్టరేట్ ముట్టడికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



ధర్నాలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్.

**షాద్‌నగర్, డిసెంబర్ 5, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చి పేద రైతులను నిలువున ముంచుతుందని, ఈ ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌ను ముట్టడి చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం కాంగ్రెస్ నాయకులు వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... ఎంతో మంది నిరుపేద ప్రజలు ఈ ధరణి పోర్టల్ వల్ల నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోడు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతాంగ సమస్యలన్నింటినీ పరిష్కారిస్తామని ఆయన అన్నారు. టీఆర్ఎస్ పాలనలో అందరూ భూ బకాసురులు ఉన్నారని ఆయన విమర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ నుంచి తరలి వెళ్లిన వారిలో ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళ నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

# ప్రపంచ మృత్తిక దినోత్సవం పురస్కరించుకొని అవగాహన

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

ప్రపంచ మృత్తిక దిన్సోవం సందర్భంగా వికారాబాద్ మండలం నారాయణపూర్ రైతు వేదికలో రైతులకు నేలల సంరక్షణ,యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పంటలలో అధిక దిగుబడులు పొందేందుకు సిఫారసుకు మించి రసాయనిక ఎరువులు ,పురుగు మందులు,కలుపు నివారణ మందులు వాడడం వలన భూసారం తగ్గడమే కాక నేలలు క్షీణతకు గురవుతున్నవని అంతేకాకుండా రసాయనాలు పంట ఉత్పత్తులు ద్వారా ఆహారంలోకి చేరి మానవాళి,ఆరోగ్యంపై చెడు ప్రభావాలు చూపుతున్నందున,రైతులు సేంద్రియ,జీవన ఎరువుల వాడకం రెండు పంటల కొసారైన పంట మార్పిడి పాటించడం వరి కొయ్యలను ,వ్యర్థాలను కాల్చి వేయ్యకుండా రోటవేటర్ తదితర పరికరాలతో నేల లోనికి కలియుధున్ని నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ రాంరెడ్డి మాట్లాడుతూ...పొలాల గట్లపైన చెట్ల పెంపకం ద్వారా నేల కోతను అరికట్టడం మరియు వర్మి కొంపోస్ట్ పచ్చి రొట్ట పైర్ల పెంపకం ద్వారా నేల సారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎరువాక కేంద్రం డా యమున మాట్లాడుతూ...భూసారాన్ని పరీక్ష ద్వారా విశ్లేషించి దానికి అనుగుణంగా ఎరువులను సమతుల్యంగా వాడుకోవాలన్నారు.సిఫారసు చేసిన పోషకాలను 50-60 శాతం రసాయనిక ఎరువుల రూపంలోను ,మిగిలిన భాగం సేంద్రీయ ఎరువుల రూపంలోను వాడుకోవడం ద్వారా భూసారం పరిరక్షించగలం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి ,కో ఆర్డినేటర్ వెంకటయ్య,వికారాబాద్ ఎంపిడిఓ సత్తయ్య,పెండ్లి మదుగు సర్పంచ్ బుచ్చిరెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి అనిల్,రైతు బంధు సమితి సభ్యులు ,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# అభివృద్ధి అంటూ కాగితపు జీఓలతో మోసం చేయవద్దు

-బిజెపి జిల్లా అధ్యక్షులు సదానందరెడ్డి

**తాండూరు, డిసెంబరు 5, ప్రభాతవార్త :** తాండూరు ప్రాంత అభివృద్ధికి రూ. కోట్లాధి నిధులు మంజూరయ్యాయని కాగితపు జీఓలో ప్రజలను మోసం చేయవద్దని బిజేపీ జిల్లా అధ్యక్షులు సదానందరెడ్డి అన్నారు. తాండూరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం తాండూరులోని బిజేపీ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సదానందరెడ్డి, ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్, నాయకులు మురళీకృష్ణ గౌడ్, నరేష్ మహారాజ్ పార్టీ నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తాండూరు ప్రాంత అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరయ్యాయని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని కాగితపు జీఓలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధిపై గతంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమేనని, ఎక్కడా అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8ఏళ్లు పూర్తయినా ఇప్పటి వరకు ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడ ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని, అలాంటిది అభివృద్ధి పనులకు నిధులు ఎలా సమకూర్చుతుందో చెప్పాలన్నారు. ఓట్ల కోసం మభ్య పెట్టేందుకు కాగితపు జీఓలను తీసుకు వచ్చి ప్రజలను మోసం చేసేందకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, మహిళామోర్చ నాయకురాలు అంతారం లలిత, నాయకులు బంటారం భద్రేశ్వర్, రజనికాంత్. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు పనికి అదనపు డబ్బులు ఇవ్వాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు

**నర్సాపూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** గ్రామాల్లో సేవలు అందిస్తున్న హెల్త్‌వర్కర్ ఆశాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాలంటీర్లుగా చూస్తున్నారే తప్ప అదనపు పనికి అదనపు డబ్బులు ఇవ్వడం లేదని ఈ మేరకు వారికి అదనపు పనికి అదనపు డబ్బులు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు డిమాండ్ చేస్తు సోమవారం మండల పరిధిలోని రెడ్డిపల్లి పిహెచ్‌సి వద్ద మెడికల్ ఆఫీసర్ విశాల్‌కు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూఆశాలు విధులు నిర్వహించే నెపంతో కొత్తకొత్త పనులు అప్పగిస్తు అదనపు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అదనపు డబ్బులు ఇవ్వకుండా రేపటి నుండి లెప్రసీ సర్వేను నిర్వహించాలని చెబుతుండటం బాధా కరమన్నారు.గతంలో లెప్రసీ, కంటి వెలుగు డబ్బులు ఇప్పటి వరకు ఇవ్వ లేదన్నారు. పెరుగుతున్న ధరలకునుగుణంగా వారికి 26 వేలు ఇవ్వాలని గణాంకాలు చెబుతున్నా అమలు కావడంలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అదనపు పనికి వీరికి 10 వేలు ఇస్తుండగా తెలంగాణాలో పారితోషికం పేరు తో కేవలం 6వేల నుండి 8 వేల వరకు ఇస్తున్నారని మండిపడ్డారు.కరోనా సమయంలో సేవలందించిన ఆశా కార్మికులకు రిస్క్ అలవెన్స్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు.ఈ మేరకు ప్రభుత్వం ఆశాలకు రిస్క్ అలవెన్స్ 16 నెలలవి, మరియు అదనపు పని డబ్బులు ఇవ్వాలని, అదేవిదంగా ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం,ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రేఖ, జ్యోతి, మంజుల, మాధవి, సంధ్య, లత, కృష్ణవేణి, రాధా తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి : ఏవో

**పాపన్నపేట, డిసెంబరు 5,ప్రభాతవార్త:** పంటల అధిక దిగుబడి కోసం మోతాదుకు మించి రసాయన ఎరువులను వాడొద్దని వ్యవసాయాధికారి సాయికిరణ్ అన్నారు. ప్రపంచ మృతిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని మల్లంపేట రైతు వేదికలో రైతులకు మృతికపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి క్లస్టర్ పరిధిలోని చీకోడ్, లింగాయపల్లి, పాత లింగాయపల్లి, మల్లంపేట, కొంపల్లి గ్రామాల రైతులు పాల్గొనగా సాయి కిరణ్ మాట్లాడుతూ ప్రతి రైతు భూ పరీక్షలు చేయించుకోవాలని, భూము లకు అనుగుణంగా పంటల సాగుకు ఎరువులను వినియోగించాలన్నారు. సేంద్రియఎరువుల వినియోగంతో భూసారం మెరుగుపడుతుందని, ఫలితం గా పంటల దిగుబడులు పెరుగుతాయన్నారు. సమగ్ర కోతను అరికట్టాలని, మిశ్రమ, అంతర్ పంటల సాగు చేసుకోవాలని సూచించారు. భూమిలో కార్బన్ తక్కువగాఉన్నందున పచ్చిరొట్టే వాడటంతో నేలలో కార్బన్ పెరుగు తుందన్నారు. కార్యక్రమంల స్థానిక సర్పంచ్ బాపురెడ్డి, చీకోడ్ సహకార సంఘం అధ్యక్షులు దత్తు గుప్తా, లక్ష్మగౌడ్, రైతు బంధు కో-ఆర్డినేటర్లు సుధీర్‌రావు, సాయిలు, ఏలప్ప, ఏఇఓ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలి

**నర్సాపూర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ప్రభుత్వభూమి అక్రమార్కుల పాలు కానీయ్యకుండా కబ్జాలో ఉన్న పేదలకు ఇవ్వాలని నర్సాపూర్ మండలంలోని నత్నాయపల్లి గ్రామస్తులు ప్రముఖ న్యాయవాది కె.ఎ. శ్రీనివాస్ తో పాటు పేద ప్రజలు మహేశ్, రాజు, బాలమల్లు తో పాటు ఇరవై మంది తదితరులు కలిసి సోమవారం తహాశీల్దార్ ఆంజనేయులకు ఒక వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా న్యాయవాది కె.ఎ.శ్రీనివాస్ పేద ప్రజల తరపున మాట్లాడుతూ నత్నాయపల్లి గ్రామ శివారులోని 113 సర్వేనెంబర్ పక్కన 33 ఎకరాల భూమి రికార్డుల్లోమరియు పహాణీలో లేదని దీనిని బిల్లా డకాల భూమి అంటారని తెలిపారు.కాగా ఈ ప్రభుత్వ భూమిలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి చెందిన సుమారు 20 మంది పేదలు కబ్జాలో ఉంటు వర్షాదారిత పటంలు వేసుకుంటు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కాగా కొందరు అక్రమార్కులు ఈ భూమిని రికార్డులో ఎక్కించుకొని కబ్జాచేయాలని చూస్తున్నారని తెలిపారు. భూఅక్రమార్కులు ఈ భూమిని కబ్జా చేయ ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకొని మండల తహాశీల్దార్‌కు ఈ విషయం తెలిపి చర్యలు తీసుకోవాలని కోరగా స్పందించిన రెవెన్యు అధికారలు ఈ భూమిని సందర్శించి సర్వే నిర్వహించి ఈ భూమి ప్రభుత్వ భూమి అంటు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారని తెలిపారు. అయినా భూఅక్రమార్కులు రాత్రి సమయంలో వచ్చి ప్రభుత్వ అధికారుల ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను తొలిగిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు అక్రమార్కుల పాలు కాకుండా కాపాడి ఇప్లపి వరకు ఈ భూమిలో కబ్జాలో ఉన్న నిరుపేదలు ఈ ప్రభుత్వ భూమిని ఇవ్వాలని కోరుతూ మళ్ళి మండల తహాశీల్దారకు వినతి సమర్పించారు.

### వినియోగదారుల నోటి సంరక్షణనే లక్ష్యం

శామీర్‌పేట డిసెంబర్5,ప్రభాతవార్త : నోటి సంరక్షణ మార్కెట్‌లో అగ్రగామి ఉన్న కోల్‌గేట్-పామోలివ్‌కు రణ్‌వీర్ సింగ్ బ్రాండ్ అంబాసిడర్‌గా కనిపించే ప్రచారం ప్రకటనతో వారి అంతా కొత్తదైవన బొగ్గు వేరియంట్ జెల్ ఆధారిత కోల్‌గేట్ మాక్స్‌ఫ్రెష్ టూత్‌పేస్ట్‌ని విడుదల చేశారు.ఇది నోటిని తాజాగా ఉంచడంలో వ్యక్తి శక్తివంతంగా భావించడానికి సహాయపడే తాజాదనపు బ్లాస్ట్‌ని అందిస్తుందని వెల్లడించింది.

### కరాటే పోటీలో బంగారు పతకం

**మెదక్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని కరాటే పోటీలో బంగారు పతకం సాధించినట్లు ప్రిన్సిపల్ నాగేందర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... నవంబర్ 27న భాగ్యనగరంలోని చాధర్‌గట్‌లో స్ట్రాంగ్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండవ నేషనల్ ఓపెన్ కారాటే మరియు కుంగ్-ఫూ చాంపియన్ షిఫ్‌న2022లో పాల్గొన్న ఇంటర్ ద్వితియ సంవత్సరం కళాశాల విద్యార్థి బండారు మానస నేషనల్‌లెవల్ మెదటి బంగారు బహుబతిని సాదించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థిణిని కళాశాల ఉపాద్యయులు, విద్యార్థులు అభినందించారు.

## అజీజ్‌నగర్‌లో ఘనంగా అయ్యప్పల ఇరుముడి పూజ



**మొయినాబాద్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్ గ్రామంలో శరణం అయ్యప్పా, స్వామి అయ్యప్పా అంటు ఘనంగా అయ్యప్పస్వాముల ఇరుముడిల పూజ నిర్వహించారు. సోమవారం అజీజ్‌నగర్ గ్రామంలో 44 మంది అయ్యప్ప స్వాములుహనుమాన్ దేవాలయంలో ఇరుముళ్ల పూజా కార్యక్రమం నిర్వహించారు, పూజా కార్యక్రమానికి అన్నదాత ప్రభువులుగా అజీజ్‌నగర్ గ్రామ మాజి సర్పంచ్ స్వాములకు అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు, ఇరుముడుల కార్యాక్రమం సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహనం 3 గంటల వరకు కోనసాగింది, ఇరుముళ్ల కార్యాక్రమానికి ముందు గణపతి హోమంతో ప్రారంభించి గణపతి కూమారస్వామి పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామికి పూలు, పండ్లు నైవేద్యం నూతన వస్త్రాలు సమర్పించి, మంగళహారతితో 18 మెట్ల పై కర్పుర హారతి వెలిగించి అయ్యప్ప స్వామికి సమర్పించారు. ఈ కార్యక్రమ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు,భక్తులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు,

## నాటిన ప్రతి మొక్కను బతికించాలి



మొక్కలు నాటుతున్న ఏపీడీ సక్రియనాయక్

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 05,(ప్రభాతవార్త):** గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కను తప్పని సరిగా బతికించాలని డీఆర్‌డీఎ ఏపీడీ సక్రియనాయక్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఆర్యసమాజ్ భవనం ఆవరణలో ప్రపంచ వాలంటర్ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీడి మొక్కలు నాటి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం హారిత హారం కార్యక్రమం ద్వార గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామాల్లో నాటుతున్న మొక్కలను ప్రతి ఒక్కరు భాద్యతగ తీసుకుని కాపాడాలని అన్నారు. మొక్కలు నాటి పెంచడం వల్లన అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహెష్‌బాబు, ఏపీఓ ప్రవల్లిక, విజయబాయి, టెక్నికల్ అసిస్టెంట్లు వినోద్‌కుమార్, లక్ష్మారెడ్డి, దేవోజీ, ఎంపీఓ విజయ్‌కుమార్‌పాల్, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలతో ఆరోగ్య పరిరక్షణ



చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ హంసా కృష్ణగౌడ్

**మేడ్చల్, డిసెంబర్ 5. ప్రభాతవార్త :** చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం అందించడంలో అంగన్‌వాడి కేంద్రాల ప్రాముఖ్యత ఎంతో ఉందని వార్డు కౌన్సిలర్ సముద్రాల హంసా కృష్ణగౌడ్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి కండ్లకోయలోని అంగన్‌వాడి కేంద్రంలో ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడు తూ అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు. బాలింతలకు అందించే పోషకాహారాన్ని తీసుకుని లబ్ధిపొందాలని అన్నారు. ఆరోగ్య పరిర క్షణలో కేంద్రాలుగా ఉన్న అంగన్‌వాడి కేంద్రాలకు ప్రభుత్వం తగిన వసతులు కల్పించి బలోపేతం చేస్తే మరింత మెరుగైన సేవలు అందుతాయ న్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

### నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ యేళ్ల అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. మండల సమావేశపుహాలులో ఉదయం 11 గంటలకు ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగే మండల సభలో ఎజెండాలోని అంశాలతో పాటు ప్రజా సమస్యలపై చర్చిస్తామని చెప్పారు. సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, అధికారులు సకాలంలో సమావేశానికి హజరు కావాలని ఆమె కోరారు.

### కబడ్డీ పోటీల్లో జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన వెల్దుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులు

**వెల్దుర్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** టేక్మాల్ మండలంలో రెండు రోజుల నుండి జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో కబడ్డీ, వాలీబాల్, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుండి 64 కబడ్డీ టీమ్‌లు పాల్గొన్నాయి. సోమవారం వెల్దుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి హోరాహోరీగా జరిగిన పోటీల్లో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ సీబీఐ అధికారి జేడీ లక్ష్మీనారాయణ గెలుపొందిన విద్యార్థులకు 10 వేల రూపాయల బహుమతిని అందజేశారు. అలాగే జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ వెల్దుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారని వారిని అభినందించారు. పాఠశాల పీడీ ప్రతాప్ సింగ్ రాథోడ్, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ అభినం దించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువకులు విద్యార్థు లు, పాఠశాల పీడీ ప్రతాప్‌సింగ్‌ను అభినందించారు.

### ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవం

**కొల్చారం, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు డోలు చప్పుళ్లు, ఆటపాటలు, శివసత్తుల పూనాకల మధ్య బోనాలను వీధులగుండా ఊరే గిస్తూ తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వార్షికోత్సవ కార్యక్రమంలో మొదటి రోజు గణపతి పూజ, గ్రామ దేవతలకు బోనాలు, రెండవరోజు శ్రీరేణుక ఎల్లమ్మ కళ్యాణం, మూడవరోజు బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి ఉమారాజా గౌడ్, ఎంపీటీసీ అరుణా గౌడ్, రామకిష్టయ్యగౌడ్, దుర్గాగౌడ్, రామకృష్ణ గౌడ్, వెంకట్‌గౌడ్, రామా గౌడ్, సోమలింగంగౌడ్, సుధాకర్‌గౌడ్,శేఖర్, కారోబార్ ప్రభాకర్, గ్రామంలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

### దివ్యాంగుల సాధికారితకు డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ కృషి

నాగారం డిసెంబర్5,ప్రభాతవార్త : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని లాభాపేక్ష లేని స్వచ్ఛంద సంస్థ డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్‌కు ప్రతిష్టాత్మకమైన జాతీయ అవార్డును దివ్యాంగుల సాధికారిత కోసం కృషి చేస్తున్నందుకు భారత రాష్ట్రపతి ప్రకటించారు.డాక్టర్ రెడ్డీస్ ఈ అవార్డును బెస్ట్ ప్లేస్‌మెంట్ ఏజెన్సీ ఫర్ పర్సన్స్ విత్ డిసేబిలిటీస్ విభాగంలో అందజేశారు.డాక్టర్ రెడ్డీస్ యొక్క కమ్యూనిటీ కార్యక్రమం గ్రోత్ ఫర్ పర్సన్స్ విత్ డిజేబిలిటీస్ ( గో ఫీడబ్ల్యుడీ ) ద్వారా దివ్యాంగుల సాధికారితకు అందిస్తున్న తోడ్పాటును గుర్తిస్తూ ఈ అవార్డును ప్రకటించారు.ఈ అవార్డును న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా డాక్టర్ రెడ్డీస్ లేబరేటర్స్ లిమిటెడ్ డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ చైర్మన్ సతీష్ రెడ్డి అందుకున్నారు.ఈ సత్కార కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సిఈఓ షామిక్ ట్రెహన్,డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ పిడబ్ల్యుడీ-లీడ్ లక్ష్మిబి పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేస్తే చర్యలు తీసుకుంటాం : చైర్మన్ చంద్రారెడ్డి



**నాగారం డిసెంబర్5,ప్రభాతవార్త :**
బహిరంగ ప్రదేశాలలో చెత్తవేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీ పరిధిలోని ఖాళీ స్థలంలో చెత్తను చైర్మన్ చంద్రారెడ్డి స్వయంగా పరిశీలించి అక్కడ ఉన్నటువంటి చెత్తను వెంటనే జెసిబితో తొలగించారు. పక్కన ఉన్నటువంటి కాలనీ వాసులతో మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ చెత్తను స్వచ్ఛ ఆటో వారికి ఇచ్చి బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకూడదని దానివలన అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. ఎక్కడైనా చెత్త తీసుకెళ్లే స్వచ్ఛ ఆటో రెగ్యులర్‌గా రాకపోయిన, మరియేదైనా ఇబ్బంది ఉన్నట్లైన ఈ ఫోన్ నెం 9640010053కి ఫోన్ చేయాలని చెప్పారు. మరియు 75 మైక్రాన్‌ల కంటే తక్కువ మందము ఉన్న ప్లాస్టిక్ కవర్స్‌ని వినియోగించే షాపు యజమానులకు రూ. 11వేలను జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎం రిలీఫ్‌ఫండ్



ఆమనగల్లులో చెక్కును అందజేస్తున్న మాజీ ఎంపిటిసి పత్యానాయక్

**ఆమనగల్లు, డిసెంబర్05, ప్రభాతవార్త:**
పేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహద పడుతుందని టిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ కన్వీనర్, ఎస్సి ఎస్టి మానిటరింగ్ కమిటీ మెంబర్, మాజీ ఎంపిటిసి నేనావత్ పత్యానాయక్ అన్నారు. సిఎం రిలీఫ్‌ఫండ్ సహాయంతో పేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం లభిస్తుందని, ప్రత్యేక రాష్ట్రంలో సహాయనిధి చేయూత వేగవంతంగా కొనసాగుతుందని పత్యానాయక్ తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని బుడుగ జంగాల కాలనీకి చెందిన దూపం జంగయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 36వేలు మంజూరయ్యాయి. సోమవారం పత్యానాయక్ బాధిత కుటుంబానికి మంజూరైన చెక్కును స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో దేరంగుల వెంకటేశ్, గుత్తి బాలస్వామి, పూసలి భాస్కర్, విఠాయిపల్లి రమేశ్, రేవల్లి అచ్చయ్య, వడ్డెమోని శివకుమార్, లందం యాదయ్య, జంతుక అల్లాజి, పర్వతాలు, జంగయ్య, శేఖర్, రమేశ్, రేవల్లిరాజు, రమేశ్, దేవేందర్, జలీల్, మద్దూరి ఆనంద్, అప్సర్, ప్రసాద్ ఉన్నారు.

## అంబేద్కర్ వర్ధంతిని విజయవంతం చేయండి

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 05,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహిస్తున్న అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఎస్‌పీ మండల అధ్యక్షుడు అనంతయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఉదయం 10:30లకు వర్ధంతి కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల బీఎస్‌పీ నాయకులు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

## ఘనంగా దేవాలయ ప్రారంభోత్సవాలు



ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 5,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ గ్రామంలో నూతనంగ నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రారంబోత్సవాలు ఘనంగా జరిగాయి. సోమవారం దేవాలయ ప్రారంబోత్సవంలో భాగంగ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిదంగ గ్రామంలో భజలు, డోలు బాజాలతో ఊరెగింపు చేశారు. గ్రామస్తులు, మహిళలు బతుకమ్మలు, కోలాటాలు వేస్తు ఊరెగింపులో పాల్గొన్నారు. గ్రామం మొత్తం రామ నామంతో మారెమ్రోగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు చేసుకుని పంటలు సాగు చేయాలి



రైతులకు భూసార పరీక్ష పత్రాలను అందజేసుతన్న ప్రొపెసర్‌లు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 05,(ప్రభాతవార్త):**
గ్రామాల్లోని రైతులు తమ పొలాల్లో తప్పని సరిగా భూసార పరీక్షలు చేసుకున్న తరువాత పంట సాగు చేసుకోవాలని ప్రొపెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ వరలక్ష్మీ, అంజయ్య, శంకర్‌లు అన్నారు. సోమవారం యూనివర్‌సిటీ దత్తత గ్రామమైన ఎదిర గ్రామంలో రైతులకు భూసార పరీక్షల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేసుకోవడం వల్లన ఏ పంటలు వేయాలి, ఎరువుల మోతాదు ఎంత వాడాలో తెలుసుకునేందుకు వీలుంటుందని అన్నారు. భూమి సారవంతాన్ని బట్టి పంటు సాగు చేస్తే అధిక దిగుబడులు తీసుకోవచ్చని తెలిపారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సూచనలు తప్పని సరిగా తీసుకోవాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపోలు బాల్‌రాజు. గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి డిసెంబర్5,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన పోస్టుమాన్నాజా కుమారుడు హబీబ్ విఠాయిపల్లి గ్రామ సమీపంలో బైక్ ప్రమాదంలో మరణించారు. వారి మృతదేహనికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. అదే విధంగా చంద్రశేఖర్ రెడ్డి 3వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపిపి, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ జయమ్మ ,వెంకటయ్య, మాజీ ఎంపిపి రఘురాములు గ్రామ అధ్యక్షుడు ఎదుల రాజు, ఉపాధ్యాక్షుడు జంగయ్య, శరత్, చంద్ర, కుమార సెట్, మైసయ్య, పాండు, చంద్రమౌళి, గోవర్ధన్ రెడ్డి, గురువయ్య, అగ్గిరాములు, కలీమ్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా మృత్తిక దినోత్సవం



ఆమనగల్లులో జరిగిన మృత్తిక దినోత్సవంలో ప్రజాప్రతినిధులు, అధికారులు



భూసార పరీక్షా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి, ఎంపీడీవో, పిఎసిఎస్ చైర్మన్, ఏవోలు

**ఆమగనల్లు మండలంలో**

**ఆమనగల్లు, డిసెంబర్05, ప్రభాతవార్త:** ఆమగనల్లు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఆమనగల్లు, రాంనుంతల, ఆకుతోటపల్లి, పోలెపల్లి క్లస్టర్ రైతు వేదికలలో వేడుకలు జరిగాయి. భూసార పరిరక్షణపై వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఆమనగల్లులో వేడుకలకు మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, చెన్నకేశవులు, విక్రమ్ రెడ్డి, అధికారులు ఏఓ అరుణకుమారి, పశువైద్యాధికారి విజయ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు. అలాగే పోలెపల్లిలో గ్రామ ఎంపిటిసి దోనాదుల కుమార్, సర్పంచ్ బల్‌రాంనాయక్, సోనశ్రీనునాయక్, సరితపంతునాయక్ పాల్గొన్నారు.

**యాచారం మండలంలో**

**యాచారం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మానవులకు రక్త పరీక్ష ఎంత అవసరమో నేలకు మట్టి పరీక్ష అంతే అవసరమని ఎంపిపి కొప్పు సుకన్య భాష పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నాలుగు రైతు వేదికలలో ప్రపంచ మృతికా దినోత్సవాన్ని పురస్కరించుకుని రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మట్టి పరీక్ష ద్వారా భూమిలో ఉన్న పోషకాల మోతాదును తెలుసుకుని శాస్త్రవేత్తలు ఇచ్చిన సూచనలు అనుసరిస్తే ఖర్చు తగ్గించి అధిక లాభాలు పొందవచ్చన్నారు. పిఎం కిసాన్ పథకం కింద అర్హత గల రైతులంతా ఈ నెల 15వ తేదీ లోగా ఈకెవైసి చేయించుకోవాలన్నారు. అవగాహన సదస్సు తరువాత రైతులకు మట్టి నమూనాల సేకరణ విధానాన్ని ప్రదర్శించారు. రైతులకు మట్టి పరీక్ష, వాటి ఉపయోగాలు, మట్టి నమూనా సేకరణ విధానం, ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంగల్ల జోగి రెడ్డి, జిల్లా రైతుబంధు సభ్యులు సింగారపు వెంకటయ్య, మండల వ్యవసాయాధికారి సందీప్‌కుమార్, ఎంపిడివో విజయలక్ష్మి, యాచారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**మొయినాబాద్ మండలంలో**

**మొయినాబాద్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** రైతులు వ్యవసాయానికి క్రిమి ఎరువులను వాడకం తగ్గించి భూమిని కాపాడాలని మండల వ్యవసాయ అధికారి రాగ్గమ్మ అన్నారు, సోమవారం ప్రపంచ మృత్తికనేల దినోత్సవాన్ని మొయినాబాద్ మండలంలోని కేత్తిరెడ్డిపల్లి గ్రామంలో రైతులతో అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జెడ్పిటీసి కాలే శ్రీకాంత్, మండల ఎంపీపీ నక్షత్రం జేవంత్ హజరయ్యారు, జెడ్పిటీసి కాలే శ్రీకాంత్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయాలను పూర్తిగా మానేయడం, వరదలు బెట్ట పరిస్థితుల వలన నేలకు కోతకు గురికావడం వల్ల కాల క్రమేన సేంద్రీయ పదార్థాలువడకం తగ్గిపోయిందన్నారు, వచక్షణ రహితంగా రసాయనాలు వాడి వాతావరణ కూడ కాలుష్యంచేస్తున్నామన్నారు, అశాస్రీయ పద్దతులను వాడడం వల్ల నేలలు క్షీణతకు గురౌతున్నాయని తెలిపారు, ఇదేవిధంగా రసాయనాలు వాడితో మానవ మనుగడనే ప్రమాదంలో పడిపోతుందన్నారు, రైతులను ఉద్దేశించి వ్యవసాయ అధికారి రాగమ్మ అవగాహన రైతులు రసాయనాలు కాకుండా వాడాల్సినవి రైతులు పాటించాల్సినవి, సేంద్రాయ ఎరువుల వాడకం, పచ్చిరోట్ట ఎరువులు, జీవన ఎరువులు, పంట అవశేషాల యాజామాన్యం, పంట మార్పిడి చేయడం, భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడడం, మిల్సింగ్‌చేయడం లాంటి పద్దతులను రైతులు వాడాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోంపల్లి అన్నంతరెడ్డి, కనకమామిడి ఎంపీటీసి, ఎఈవో కుమార్, ఎఈవో సునీల్, రైతులు పాల్గొన్నారు,



కేత్తిరెడ్డిపల్లిలో జరిగిన మృత్తిక దినోత్సవం దృశ్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ తాండ్రవిశాలశ్రావణ్‌రెడ్డి

**షాద్‌నగర్‌లో**

**షాద్‌నగర్, డిసెంబర్ 5, (ప్రభాతవార్త) :** ఆరోగ్యకరమైన నేల మొక్కల పెరుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రపంచ మృతిక దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యవసాయా శాఖ ఆధ్వర్యంలో ఇప్పలపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నేల బాగుంటేనే మొక్కలు పెరుగుదల బాగుంటుందని, అదేవిధంగా భూగర్భ జలాల స్థాయిని పెంచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యకరమైన నేల వల్ల పోషకాహారం, నీటి పెర్కొలేషన్ రెండింటిని పెంచుకోవచ్చు అని ఆమె రైతులకు వివరించారు. నేల క్షీణత మానవ, పర్యావరణ వ్యవస్థ ఆరోగ్యంపై కోలుకోలేని పరిణామాలను కలిగిస్తుందని, వీటిని విస్మరించకూడదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట వ్యవసాయ శాఖ ఏఓ, విస్తరణ అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

## రైతులు అధునాతన వ్యవసాయ పద్దతులు ఆలవర్చుకోవాలి: జడ్పీ చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:**
రైతులు ఆధునాతన వ్యవసాయ పద్దతులను ఆలవర్చుకోవాలని జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప సింగారం రైతు వేదిక ఆవరణలో సోమవారం మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ప్రపంచ మృతిక నేల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ రైతులు కాలానుగుణంగా వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యవసాయ ఆధునీకరణ పద్దతులు ఆలవర్చుకోవాలని అన్నారు. నేల సారం తగ్గకుండా పంట మార్పిడితో పాటు నేల స్వభావం బట్టి పంటలు పండించాలని తద్వారా ఆధిక లాభాలు గడించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వై. సుదర్శన్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి బాసీత్ అలీ, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ బద్దం అనంత రెడ్డి, సర్పంచ్‌లు వి. శివశంకర్, ఒరుగంటి వెంకటేశ్ గౌడ్, ఎఈవోలు సురేశ్ రెడ్డి, జగదీశ్వర్, ఎఫ్ఎస్‌సీఎస్ డైరక్టర్ జడిగే రమేశ్ యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతాప సింగారంలో జరిగిన ప్రపంచ మృతిక నేల దినోత్సవం సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి.

# ఫార్మాసీ రంగంలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

### -ఎన్ఐన్ శాఖ శాస్త్రవేత్త డా.సతీష్‌కుమార్



**మొయినాబాద్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**
ఫార్మసి విద్యను అభ్యసిస్తున్న విధ్యార్థి విద్యార్థునీలకు భవిషత్‌లో మంచి బంగారు భవిష్యత్ ఉందని ఎన్ఐన్ శాఖ శాస్త్రవేత డా. సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఎన్కెపల్లి గ్రామ రెవెన్యూపరిధిలోని భాస్కర ఫార్మసీ కళశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విధ్యార్థులకు ఓరియేంటేషన్ కార్యాక్రమాన్ని జేబిఐఈటి విద్యాసంస్థల కార్యాదర్శి జే.వి క్రిష్ణారావు అధ్వర్యంలో కళాశల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావులు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డా. సతీష్‌కుమార్ హజరయ్యారు, ముఖ్య అతిధి చేతుల మీదుగా జ్యోతీ ప్రజ్వలనుచేసి ఓరియేంటేషన్ కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసి విధ్యతో విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుందని అన్నారు. కోవిడ్ సమయంలో ఫార్మసీస్టులు రోగులకు ఎంతో ఉపయోగపడ్డారని తెలిపారు, అదేవిధంగా కోవిడ్ అనంతరం ఔషద తయారిలో కాకుండా నూతన వ్యాక్సిన్ అవిష్కరణలో ఫార్మసీ ఎంతో కీలకపాత్ర పోషించిందని అన్నారు, ఫార్మసి విధ్య అభ్యసించే విధ్యార్థులకు ముందు, ముందు ఉజ్వల భవిష్యత్ ఉందని, క్రమశిక్షణతో నాన్యమైన విధ్యను అభ్యసించినప్పుడే బంగారు భవిష్యత్ ఉంటుందని తెలిపారు. అనంతరం జేబిగ్రూప్ విద్యాసంస్థల కార్యదర్శి జే.బి క్రిష్ణారావు మాట్లాడుతూ ఫార్మసి రంగంలో అభివృద్ది చెందేందుకు జే.బి విధ్యాసంస్థలు బాస్కర ఫార్మసి కళశాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు, విధ్యార్థులకు నాన్యమైన విధ్యతోపాటు అన్ని విదాలుగా సహకరిస్తు, అన్ని రంగాల్లో అభివృద్ది చేసేందుకు కృషిచేస్తున్నామని, ఎలాంటి సమస్యలు లేకుండా విద్యాసంస్థల మంచి విధ్యను అందిస్తున్నామని తెలిపారు, విధ్యార్థులు, పట్టుదలను అలవర్చుకోని కళశాలలో సక్రమంగా మొలగాలని, ఉపద్యాయులతో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి అర్దంకాని సబ్జెక్టులను మరి అడిగి తెలుసుకోని చేర్చుకోవాలని తెలిపారు, విద్యార్థులు తల్లి దండ్రుల తరువాత గురువులే దైవంగా భావించి తమ జీవితాలను మంచి మార్గాలు ఎంచుకోని జీవతంలో స్ధిరపడాలని క్రిష్ణారావు సూచించారు, ఈ కార్యక్రమంలో కళశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కళశాల సీఈవో ఎన్‌విఎస్ఎన్ మూర్తి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ చలపతి, విధ్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## దేవాలయ నిర్మాణానికి విరాళాలు



విరాళం తీసుకుంటున్న గ్రామ పెద్దలు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 5,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ గ్రామంలో నూతనంగ నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణం కోసం దాతలు విరాళాలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ రూ. 50వేలు విరాళం అందజేసినట్లు గ్రామస్తులు తెలిపారు. అదేవిదంగ జిల్లెడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరిధర్ గోపాల్ రూ. 50వేలు దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసినట్లు తెలిపారు. తమ గ్రామంలో నిర్మిస్తున్న దేవాలయానికి తమ వంతు సహాకారం చేయడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన రాజకీయ ప్రముఖులు

**నందిగామ డిసెంబర్ 5,ప్రభాతవార్త :**
నందిగామ మండలం నర్సప్పగూడలో కావలి ప్రభాకర్ -లత దంపతుల నూతన గృహ ప్రవేశం, పుట్టుపంచెల కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు పలువురు టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ,బిఎస్పీ పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు హాజరై చిన్నారులు విశ్వనాథ్, రితికలను దీవించి ఆశీర్వదించారు. వేడుకల్లో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, గురుబ్రహ్మ, శ్రీశ్రీ సతీషన్ నాయక్, గురుస్వామి, మాజీ ఎంపిపి ఎం. శివశంకర్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, సర్పంచ్‌లు జిల్లెల వెంకట్ రెడ్డి, గోవిందు అశోక్ కుమార్, జెట్ట కుమార్, నందిగామ ఎంపిటిసి కొమ్ము కృష్ణ చెగూరు సింగిల్ విండో చైర్మన్ జి. అశోక్, మాజీ చైర్మన్ ఎం. విఠల్, నందిగామ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య, గురుస్వాములు హరిజీవన్, బి. సుదర్శన్ గౌడ్, డాక్టర్ వెంకట్ రాజ్ గౌడ్, ఎర్ర రవి, శివ, బి. కృష్ణ యాదవ్, జాంగారి రాములు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



నర్సప్పగూడలో జరిగిన పుట్టువంచేల వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న స్వాములు

**కొత్తూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**
కొత్తూర్ పట్టణ పరిసర ప్రాంతాల్లో అయ్యప్ప మాల ధరించి దీక్ష స్వీకరించిన అయ్యప్ప స్వాములకు పురపాలక కేంద్రానికి చెందిన అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాల ధరించి 41రోజుల పాటు దీక్ష చేపట్టిన స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం సిద్దాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శేఖర్‌రెడ్డి సహకారంతో స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అయ్యప్ప దీక్ష స్వీకరించిన స్వాములు 41రోజుల పాటు నిర్వహించే ఈ దీక్ష ఎంతో కఠినమైనదని దీంతో ఈ దీక్ష నిర్వహించే వారికి అన్నదానం చేయడంతో వారితో పాటు మనకు కూడా ఎంతో పుణ్యం ప్రాప్తిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప సేవ సమితి అధ్యక్షుడు ఎర్రవల్లి నాగరాజుచారి స్వామి, కౌన్సిలర్ మాదారం నర్సింహ్మగౌడ్‌స్వామి, సోమ్లానాయక్, దాసరి నరసింహస్వామి, దాసరి శ్రీను స్వామి, చిన్నారెడ్డిస్వామి, కనకరెడ్డిస్వామి, గోపి స్వామి, కారుణ్యరెడ్డి స్వామి, వీరమెని శ్రీనుముదిరాజ్‌స్వామి, శ్రీనుస్వామి, అరవింద్‌స్వామి, లడ్డు స్వామి, శ్రీకాంత్‌స్వామి, అయ్యప్ప స్వాములు ఉన్నారు.

## ఆశా వర్కర్లపై పనిభారం తగ్గించాలి

**యాచారం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**
గ్రామీణ ప్రజారోగ్య రంగంలో పనిచేస్తున్న ఆశా వర్కర్ల పై ప్రభుత్వం పనిభారం తగ్గించాలనరి డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో లెప్రసీ పని విధానంపై సిఐటియు జిల్లా కమిటీ పిలుపు మేరకు మండల వైద్యాధికారికి ఆశా వర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు లెప్రసీ సర్వే చేయాలని హెల్త్ కమీషనర్, డిఎంహెచ్‌వో చెబుతున్నారన్నారు. ఆశాలకు అదనపు పనికి పారితోషికం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గతంలో ఇంతకు ముందు చేసిన సర్వేలకు ప్రభుత్వం వారి పారితోషికం ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టిందని గుర్తు చేశారు. కరోనా ఆపత్కాలంలో ఆశా వర్కర్లు ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలందించారని తెలిపారు. ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, పారితోషికం ఇస్తేనే లెప్రసీ సర్వేను చేస్తామని తేల్చి చెప్పారు. ఈ సర్వేలో ఏ ఒక్కరు కూడా పాల్గొనబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ముక్తాభాయి, స్వరూప, బాలమణి, అస్మత్ బేగం, తదితరులు పాల్గొన్నారు.



మండల వైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

## గొర్రెల కాపరుల సంఘం ఎన్నికలు నిర్వహించండి



పశువైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఆమనగల్లు శ్రీకృష్ణయాదవ సంఘం ప్రతినిధులు

**ఆమనగల్లు, డిసెంబర్05, ప్రభాతవార్త:**
ఆమనగల్లు గొర్రెల కాపరుల సహకార సంఘం కార్యవర్గం పదవికాలం ముగియడంతో నూతన కమిటీని ఎన్నుకునేందుకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని శ్రీకృష్ణయాదవ సంఘం ప్రభుత్వ అధికారిణి కోరింది. ఎన్నికలను వెంటనే పూర్తి చేసి రెండవ విడత గొర్రెల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు మండల వైద్యాధికారి రుద్రాక్ష విజయ్‌కుమార్‌ను కోరారు. ఈమేరకు సోమవారం శ్రీకృష్ణ యాదవ సంఘం ప్రతినిధులు ముక్కెరి కృష్ణయ్య, ముక్కెరి వెంకట్‌యాదవ్, శ్రీపాతి వెంకటేశ్, టిల్లుయాదవ్, తోట శివ, దుద్దు సురేశ్, తోట శ్రీకాంత్, ముక్కెరి మహేశ్‌లతో కూడిన బృందం స్థానిక పశువైద్యశాల కార్యాలయంలో డా. విజయ్‌కుమార్‌ను కలుసుకుని వినతిపత్రం అందజేశారు. అనంతరం ముక్కెరి కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గొర్రెల పథకం రెండవ విడతను అమలు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రెండవ విడత అమలు కోసం యాదవ సోదరులు ఎదురు చూస్తున్నారన్నారు.

## శరత్‌చంద్ర ఎంబిబిఎస్‌లో సీటు సాధించడం గర్వకారణం

### -ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**
మంచాల మండల ఆరుట్ల గ్రామంలోని పేద రైతు కుటంబానికి చెందిన రావుల ఐలయ్యఅలివేలు పెద్ద కుమారుడు రావుల శరత్‌చంద్ర ఇటీవల జరిగిన నీట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉచిత సీట్ సాదించడం గర్వకారణమని ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా వారిని సోమవారం గ్రామ పంచాయితీ పాలకవర్గం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పేద రైతు కుంటుంబానికి చెందిన రావుల శరత్ చంద్ర ఎంబిబిఎస్‌లో ఉచిత సీట్ సాధించడం గ్రామానికి గర్వకారణమని కొనియాడారు. అలాగే గ్రామంలోని విద్యార్థులందరు బాగా చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, ఎంపిటిసి కావలి శ్రీనివాస్, చీరాల రమేష్, పంచాయితీ కార్యదర్శి వెంకటేశం, వార్డు సభ్యులు శివకుమార్, స్వప్నసురేష్, వెంకటేష్, మాజి సర్పంచ్ యాదయ్య, మోహన్ నాయక్ తదితరులున్నారు.



ఎంబిబిఎస్‌లో ఫ్రీ సీట్ సాధించిన శరత్‌చంద్రను సన్మానిస్తున్న గ్రామ సర్పంచ్, పాలకవర్గం

## చెన్నకేశవ స్వామి దేవాలయ నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ సాయం

**తలకొండపల్లి డిసెంబర్5, ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డి గ్రామంలోని చెన్నకేశవస్వామి దేవాలయం నిర్మాణానికి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సీకులు, సిమెంట్ ఇప్పించారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..మా గుడి నిర్మాణానికి సహకరించిన జడ్పిటిసి వెంకటేష్ ప్రత్యేక దన్యవాదాలు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ జంగయ్య, నాయకులు పబ్బతి కృష్ణయ్య, గోరిటి రామస్వామి, పబ్బతి రాజు, పి. సుదర్శన్, ఎస్. నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-V ADDL. METROPOLITAN MAGISTRATE AT: L.B. NAGAR
O.S. No. 2280 OF 2022
BETWEEN:
**Smt. Yanamandra Bala Tripura Sundari & 2 Others** ...Plaintiffs
And
**The Tahasildar, Ghatkesar,** Medchal Malkajgiri District and Others. ...Defendants
To,
ALL CONCERNED
Please take notice that the Plaintiffs herein filed the above Suit against the Tahsildar, Ghatkesar Mandal, Medchal Malkajgiri District and others, **'All Concerned'** are also party for Declaration to Declare the Plaintiffs as the Legal Heirs of Late. Yanamandra Venkata Ravi Shankara Murthy who is the absolute owner and possessor of below mentioned schedule property. The above case is posted on 04.01.2023 for your appearance. Therefore the general public is hereby informed that if anybody having objections may appear before the I Additional Junior Civil Judge-Cum-V Addl. Metropolitan Magistrate at L.B. Nagar on 04.01.2023 at 10.30 AM either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.
**SUIT SCHEDULE PROPERTY**
All that residential open Plot Bearing open Plot Bearing No.71, in Survey No.237, Block No.11, admeasuring an area of 252 Sq.Yards or equivalent to 210 Sq.Meters, situated at N.F.C. Nagar Village & G.P., Ghatkesar Mandal, Medchal Malkajgiri District, is Bounded by as follows: North 9 M Road, South: Plot No.62, East: Plot No.70, West: Plot No.72.
**Sd/- SWAMY BANDAMIDI**
**Advocate**
Shop No.332, 3rd Floor, LPT Market, L.B. Nagar, Hyderabad-500074
**Cell: 9441742656**

## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో రాణించాలి

-యాలాల ఎంపిపి బాలేశ్వర్ గుప్తా



దివ్యాంగులకు బహుమతులు ప్రధానం చేస్తున్న ఎంపిపి తదితరులు

**యాలాల డిసెంబరు 5,ప్రభాతవార్త :** దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో రాణించాలని యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్క దివ్యాంగులకు ప్రభుత్వం అందించే పింఛన్‌ను వర్తించేలా చర్యలు తీసుకుంటామని ఎంపిపి భరోసా ఇచ్చారు.ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా సోమవారం యాలాల మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఫిజియోథెరపి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సహాయ సహకారాలతో ప్రతి దివ్యాంగులకు పెన్షన్ అందేలా చూస్తామని బాలేశ్వర్ హామీ ఇచ్చారు. దివ్యాంగులకు తనవంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగ ఆటల పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు ఎంపిపి చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పుష్పలీల,ఎంఇఒ సుధాకర్‌రెడ్డి,ఐఆర్పీ చంద్రకళ, వైద్య బృందం శ్రీకాంత్,షోయబ్,చిన్నారులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం



వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**కొడంగల్,డిసెంబర్ 5ప్రభాతవార్త**

కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం లయన్స్‌క్లబ్ అఫ్ కొడంగల్ వారి అద్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది.కంటి వైద్యులు హరినాథ్‌నెహ్రు అద్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి కంటి సమస్యలతో బాధపడుతున్న 115 మంది హజరైనట్లు లయన్స్‌క్లబ్ కార్యదర్శి దాసప్పయాదవ్,సభ్యులు కేవీ.రాజేందర్,మురారి వశిష్టలు తెలిపారు.కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించిన 30 మందిని ఐఒఎల్ శస్త్ర చికిత్సల నిమిత్తం మహబుబ్‌నగర్‌లోని రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఅప్షన్ సభ్యులు మునీర్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకాంబరి ఆలయ అభివృద్ధికి కోటి రూపాయలు



ఆలయంలో పూజచేస్తున్న ఎమ్మెల్యే

**బషీరాబాద్,డిసెంబరు 5,ప్రభాతవార్త:**

బషీరాబాద్ మండల పరిధిలోని శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర ఆలయ అభివృద్ది కోసం కోటి రూపాయలు నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు.పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమంలో భగంగా సోమవారం నాడు ఏకాంబరి రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ది,మౌలిక సదుపాయాల కోసం కోటి రూపాయల నిధులు మంజూరైనయన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి,సభ్యులు మహేందర్,సూర్యనాయక్,మండల అధ్యక్షులు రాము నాయక్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్,తెరాస పార్టీ నాయకులు రాజు రెడ్డి,ముకుందు,వెంకటప్ప ఉన్నారు.

## తల్లి స్థానంలో వేదికపై కూర్చున్న తనయుడు



సర్కిల్‌లో ఉన్న వ్యక్తి ఎంపిటిసి వినోదమ్మ తనయుడు

**బషీరాబాద్,డిసెంబరు 5,ప్రభాతవార్త:**

పల్లె పల్లెకు పైలట్ కార్యక్రమంలో భాగంగా బషీరాబాద్ మండల పరిధిలోని ఎక్మాయి గ్రామంలో కొనసాగుతుండంగా ఎంపిటిసి వినోదమ్మను వేదిక పైకి రావాలని మండల అధ్యక్షలు తెలపడంతో అక్కడే ఉన్న వినోదమ్మ తనయుడు రాజు గౌడ్ వేదికపైకి వచ్చి ఏకంగా ఎమ్మెల్యే పక్కనే కూర్చోవటంతో స్థానికులు,నాయకులు ఈ విషయంపై పలు రకాలుగా చర్చించుకున్నారు.తల్లి స్థానంలో కుమారుడు వేదికపై హాసీనులు అవ్వటంతో పలువురు విమర్శలు చేశారు.

## నేడు పర్వేదలో అయ్యప్ప మహాపడిపూజ

**శంకర్‌పల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

నేడు శంకర్‌పల్లి మండల పరిధిలోని పర్వేద గ్రామంలో ఉదయం 9గంటలకు అయ్యప్ప పడిపూజ కార్యక్రమం పెద్ద ఎత్తున అంగరంగ వైభవ ంగా నిర్వహించడం జరుగుతుంది. గంగిరెడ్డి భజన కార్యక్రమం గ్రామంలో మొత్తం అయ్యప్ప స్వాములకు ఉమ్మడిగా శ్రీ రామాలయంలో కనిగిరి ఎరుగని అయ్యప్ప భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని అయ్యప్ప స్వాములు తెలిపారు. కావున శంకర్‌పల్లి మండలంలోని అయ్యప్ప స్వాములు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున్న తరలి రావాలన్నారు.

# పంట మార్పిడితో అధిక దిగుబడులు



సమావేశంలో పాల్గొన్న నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా

### బొంరాస్‌పేట్ మండలంలో

**బొంరాస్‌పేట్,డిసెంబర్5,ప్రభాతవార్త ః** ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా బొంరాస్‌పేట్,దుద్యాల్ మండల పరిధిలోని రేగడిమైలారం,నాగిరెడ్డిపల్లి,దుద్యాల్ రైతు వేదికలలో రైతులకు భూసార పరీక్ష పరిరక్షణపై ఎఓ పద్మావతి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ నేలలో వనరులను సుస్థిరంగా కాపాడుకుంటూ భవితరాలకు ఆరోగ్యవంతమైన నేలను అందించడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 5వ తేదిన ప్రపంచవ్యాప్తంగా నేల దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు.నేల ఆరోగ్యం పెంచడం కోసం రైతులు సేంద్రియ ఎరువులైన వానపాముల ఎరువులు,జీవన ఎరువులు తప్పనిసరిగా వేసుకోవాలని సూచించడం జరిగింది.రైతులు సేంద్రియ వ్యవసాయం చేసే విధంగా ప్రోత్సహిస్తూ వాటికి సంబంధించిన మార్కెటింగ్ చేసేందుకు తాను సహాయం చేస్తాను అని జడ్‌పిటీసి చౌహన్ అరుణ దేషు అన్నారు.భూసారపరిస్థితిని తెలుసుకోవాడానికి రైతులు తప్పనిసరిగా మట్టి నమూనా పరీక్షలు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి హేమీబాయి,ఏఈఓ హేమ,మొయినుద్దీన్,ఫరీద్,సర్పంచ్‌లు,గ్రామ రైతుబంధు సమితి కోఆర్డినేటర్లు,రైతులు పాల్గొన్నారు.

### యాలాల మండలంలో

**యాలాల డిసెంబరు 5,ప్రభాతవార్త :** రైతులు ప్రతిసారీ ఒకేవిధమైన పంటలు సాగు చేస్తే దిగుబడులు తగ్గుతాయని, పంటల మార్పిడి విధానంతో అధిక దిగుబడులు సాధ్యమని యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా పేర్కొన్నారు. సోమవారం యాలాల మండల వ్యవసాయ సమఘం ఆద్వర్యంలో ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని మండలంలోని అగ్గనూర్ గ్రామంలోని రైతు వేధికలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రసాయనఎరువుల వాడకంతో భూమిలో సారం తగ్గిపోయి పంటల దిగుబడులు తగ్గిపోయాయని,ఫలితంగా రైతులు నష్టం చవి చూస్తున్నారన్నారు.సేద్రీయ ఎరువులు వాడకంపై రైతులు దృష్టి సారించాలని ఆయన కోరారు.తెలంగాణ సర్కార్ రైతుల అభ్యున్నతికి పెద్ద పీఠ వేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండూరు వ్యవసాయ సంచాలకులు రుద్రమూర్తి,సర్పంచు భీమప్ప,ఎఇ యాదగిరి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

### పెద్దేముల్ మండలంలో

**పెద్దేముల్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** నేలా అవశ్యకతను దృష్టిలో ఉంచుకొని కలుషితం చేస్తున్న విధానాన్ని వివరిస్తు దానిని నివారించడానికి ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి నసీరుద్దిన్ అన్నారు. సోమవారం ప్రపంచ మృత్తిక నేల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని పెద్దేముల్, ఇందూరు, కందనెల్లి, మంబాపూర్, గోపాల్‌పూర్, తట్టెపల్లి రైతు వేదికలలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నసీరుద్దిన్, వైస్ యంపిపి మధులత శ్రీనివాస్,మండల రైతు బందు సమితి కోఆర్డినేటర్ ప్రకాష్,సర్పంచ్‌లు ద్యావరి విజయమ్మ, మోహన్ రెడ్డి, రాములు, సోసైటి వైస్ చైర్మెన్ అంజయ్య, డైరెక్టర్ మొగులప్ప తదితరులు మాట్లాడుతూ మిశ్రమ వ్యవసాయం చేస్తు నేల సారవంతాన్ని పెంచాలని రైతులకు సూచించారు. రైతులకు మట్టి నమూనాలను ఏలా తీయాలో డెమో ద్వారా చూయించారు. రసాయన ఎరువులతో కాకుండా సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు బందు కోఆర్డినేటర్లు గోపాల్‌రెడ్డి, వీరేశం, ప్రకాశం, నర్సి రెడ్డి, ఏసప్ప, ఏఈఓలు బాలకోటేశ్వర్‌రావు, స్వాతి, శివ, వినయ్, శ్రావన్, విఆర్‌ఏలు ఇబ్రాహీం, శ్రీను, పంచాయతీ కారోబార్ బాబు, రైతులు చంద్రప్ప, గోపాల్, శివరాం, రాములు, సుధాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఓ నసీరుద్దిన్

# 10 క్వింటాళ్ళ కల్తీ కారంపొడి పట్టివేత

-3గురిపై కేసు నమోదు-నిందితుల అరెస్టు

-డిఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి



వివరాలను వెల్లడిస్తున్న డిఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి

**కొడంగల్,డిసెంబర్ 5ప్రభాతవార్త**

కల్తీ ఆహార పదార్థాల విక్రయిస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ముఠా సభ్యులను జిల్లా టాస్క్‌ఫోర్స్ బృంధం వలపన్ని పట్టుకొన్న సంఘటన కొడంగల్‌లో చోటుచేసుకుంది.సంఘటనకు సంభందించి పర్గి డిఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి కథనం మేరకు..కొడంగల్ పట్టణంలో కల్తీ కారంపొడిని విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సీఐ వెంకటేశం ఆదివారం తన సిబ్బందితో కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలోని శ్రీ రాందేవ్ కిరాణా షాపులో తనిఖీలు చేపట్టగా ఎలాంటి ట్రేడ్ మార్క్,లేబుల్ లేకుండా విక్రయిస్తున్న 10 కిలోల కల్తీ కారంపొడి ప్యాకెట్‌లను పట్టుకోవడం జరిగిందన్నారు.కల్తీ కారంపొడి విక్రయాలపై షాపు యజమానిని విచారించగా మహబుబ్‌నగర్ జిల్లా గండ్వీడ్ మండలంలోని కపులపురం గ్రామానికి చెందిన అవుసుల శ్రీనివాస చారి దగ్గరి నుంచి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం సిబ్బందితో కలిసి కపులపురంలోని శ్రీనివాస చారి ఇంట్లో తనిఖీలు చేపట్టగా అతడి దగ్గర 3 బస్తాల(190 కిలోలు) లూజ్ కల్తీ కారంపొడిని స్వాదీనం చేసుకున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు.అదే సమయంలో కల్తీ కారంపొడి విషయమై ఎక్కడి నుంచి సరఫరా అవుతుందని అతడిని విచారించగా హైద్రాబాద్‌లోని ఉప్పల్‌కు చెందిన కారంపొడి వ్యాపారి అవ్వ రుద్రశేఖర్ ద్వారా సరఫరా అవుతున్నట్లు తెలుసుకొని అతడి ఇంట్లో సోదాలు నిర్వహించగా 25 బస్తాలు(800 కిలోలు) లూజ్ కారంపొడి 10 క్వింటాళ్ళ కల్తీ కారంపొడిని సీజ్ చేసి కొడంగల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు.ఇదే విషయమై కల్తీ కారంపొడిపై నిందితుడిని విచారించగా అధిక డబ్బు సంపాదించాలనే ఆశతో నాసిరకం మిర్చి పౌడర్,బియ్యం పిండి,ఉప్పు, హానికరమైన ఎరుపు రంగు వీటన్నింటిని కలిపి విక్రయిస్తున్నట్లు నిందితుడు తెలుపడం జరిగిందన్నారు.సంఘటనపై కేసు నమోదుతో నిందితులు జవేరిలాల్,అవుసుల శ్రీనివాసచారీ,అవ్వ రుద్రశేఖర్‌లపై అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ పేర్కొన్నారు.కల్తీ ఆహార పదార్థాల విక్రయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎదైన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.సమావేశంలో టాస్క్‌ఫోర్స్ సీఐ వెంకటేశం,కొడంగల్ సీఐ బి.శంకర్,ఎస్సై రవిగౌడ్‌లతో పాటు టాస్క్‌ఫోర్స్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న యాదయ్య



**పరిగి డిసెంబర్5,ప్రభాతవార్త :** పరిగి మండలంలోని సిరిగాయపల్లికి చెందిన యాదయ్య సోమవారం ఉదయం ఎస్‌బిఐ బ్యాంక్ దగ్గర రోడ్డుపై వస్తుండగా యాదయ్యకు 10వేల రూపాయలు దొరికినవి డబ్బులు కోసం ఎవరైనా వస్తారేమోనని వేచి చూస్తుండగా ఆ డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి రోడ్డుపై వెతుకుతుండగా గమనించిన యాదయ్య ఆ డబ్బులు పోగొట్టుకున్న శివరాంను విచారించి ఎఎస్ఐ రమేష్ సమక్షంలో ఆ డబ్బులను అతనికి అందజేసి తన నిజాయితిని చాటుకున్నారు.

## న్యూట్రీషన్ కిట్స్ పంపిణీ చేసిన నాయకులు



న్యూట్రీషన్ కిట్స్ పంపిణీ చేస్తున్న నాయకులు.

**బొంరాస్‌పేట్,డిసెంబర్5,ప్రభాతవార్త ః**

బొంరాస్‌పేట్ మండల పరిషత్ కార్యలయంలో ఎంపిపి హేమీబాయి, జడ్‌పిటీసి చౌహన్ అరుణదేషు అధ్వర్యంలో సోమవారం నాడు న్యూట్రీషన్ కిట్స్(ఎన్‌సీడి) పంపిణీ చేయడం జరిగిందని మేడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య అన్నారు.అలాగే తెలంగాణ ప్రభుత్వం జనవరి నెలలో ప్రారంభించనున్న 2వ విడత కంటి వెలుగు కార్యక్రమం గురించి ఈ కార్యక్రమంలో తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పాండు,సూపర్‌వైజర్ మణిమాల,సుదర్శన్,ఎఎన్ఎంలు,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలి

-మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ డిమాండ్

-జిల్లా కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ధర్నా



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్, పాల్గొన్న నాయకులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, తోటకూర వజ్రేశ్‌యాదవ్ పలువురు నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 5, ప్రభాతవార్త**

రైతులను ఆందోళనకు గురిచేస్తున్న ధరణి పోర్టల్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు టిపిసిసి పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ ముందు కాంగ్రెస్ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగ పాల్గొన్న మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ రైతులకు భూములు ఉన్న వారికి శాపంగ మారిందని అన్నారు. రైతాంగంను ధరణి పోర్టల్ మనోవేదనకు గురిచేస్తుందన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని, ఏకకాలంలో రుణమాఫీ చేయాలని, రైతుల వద్ద నుంచి వరి ధాన్యంను కొనుగోలు చేయాలని అన్నారు. రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని, ప్రభుత్వానికి రైతుల తరపున కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలుపుతుందన్నారు. ధరణి పోర్టల్ వచ్చాక భూ సమస్యలు పెరిగాయని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దు చేయకుంటే వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో వెంటనే ధరణిని రద్దు చేస్తుందని నందికంటి శ్రీధర్ స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గకోఆర్డినేటర్ తోటకూర వజ్రేశ్‌యాదవ్, నియోజకవర్గ పార్టీ నాయకులు, మండలాల, మున్సిపాల్టీల కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, వై.శంకర్‌గౌడ్, బి.నర్సింలుయాదవ్, ఎంసిపల్లి మండల వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జి.వేణుగోపాల్‌రెడ్డి, ఎం.మహేందర్‌యాదవ్, బాల్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, మండల కోఆప్షన్‌సభ్యులు ఎండి ముజీబ్, మాజీ జడ్పీటిసి పి.బాలేశ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఆ తరువాత కలెక్టరేట్‌లో కాంగ్రెస్ నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన చైర్మన్ కొండల్ రెడ్డి



పోచారం మున్సిపల్ పరిధిలోని మోడీ జంక్షన్ వద్ద సీసీ రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ పరిధిలోని ఎన్‌టీపీసీ రోడ్డులోని మోడీ జంక్షన్ వద్ద చేపట్టిన సీసీ రోడ్డు అభివృద్ధి పనులను సోమవారం చైర్మన్ బి. కొండల్ రెడ్డి పరిశీలించారు. దాదాపు ఐదు లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను చైర్మన్ పర్యవేక్షించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధి పనులను పర్యవేక్షించిన వారిలో చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, ఏఈ. నరేశ్, నాయకులు జితేందర్ నాయక్, బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, నల్లవెల్లి మురళి, కొంతం రాంరెడ్డి, కొమ్ముల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలపై పోరాటానికి మద్దతు తెలపాలి

-పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి ఎస్టీయూటీఎస్ నాయకుల వినతి



ఉపాధ్యాయ సమస్యలపై రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న సంఘం నాయకులు

**కొడంగల్,డిసెంబర్ 5ప్రభాతవార్త**

ఉపాధ్యాయ.ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటానికి కాంగ్రేస్ పార్టీ మద్దతు తెలుపాలని ఎస్టీయూటీఎస్ సంఘం నాయకులు కోరారు.ఈ మేరకు సోమవారం ఆయన స్వగృహంలో రేవంత్‌రెడ్డిని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాద్యక్షులు వేణుగోపాల్, పవన్‌కుమార్‌లు మాట్లాడుతూ...పదోన్నతులతో కూడిన బదిలీలు,317 జీవో వల్ల కలిగిన ఇబ్బందులు,13 జిల్లాల స్పౌజ్ కేసుల వివరాలు,సీపీఎస్ రద్దు,బాషా పండితుల అప్ గ్రేడేషన్ తదితర అంశాలపై త్వరలో జరుగనున్న శీతాకాలపు అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేచ్చేలా కాంగ్రేస్ పార్టీ కృషి చేయాలని కోరారు.స్పందించిన పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతు ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రేస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలిపారు.కార్యక్రమంలో సంఘం నాయకులు విష్ణుకుమార్,ఆశప్ప,చంద్రకాంత్,గోపాల్,రాఘవేందర్,చంద్రశేఖర్ తదితరులున్నారు.

**అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి సహకరిస్తా ః పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి**

కొడంగల్ పట్టణ శివారులో నూతనంగా నిర్మించ తలపెట్టిన అయ్యప్ప స్వామి దేవాలయ నిరా ్మణానికి సహాయ సహకారాలు అందిస్తానని పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు.సోమవారం అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ సమితి సభ్యులు సోమవారం ఆయన స్వగృహంలో రేవంత్‌రెడ్డిని కలిశారు.ఆలయ నిర్మాణంకు సంభందించిన వ్యయం,నిర్మాణ నమూనాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతు ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని అన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్రయాదవ్,కానుకుర్తి నర్సి రెడ్డి,శ్రీనివాస్‌గౌడ్,అచ్చుతారెడ్డి,జగదీశ్‌ఢాగ ఉన్నారు.

**రైతు సమస్యలపై ధర్నాకు తరలిన కాంగ్రేస్ శ్రేణులుః**

రైతు సమస్యలపై జల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రైతు ధర్నాకు కొడంగల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి కాంగ్రేస్ శ్రేణులు భారీగా తరలివెళ్ళారు.సోమవారం నిర్వహిస్తున్న ధరాలో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో కొడంగల్,బొంరాస్‌పేట్,దౌల్తాబాద్ తదితర మండలాల నుంచి వివిధ వాహనాల్లో కాంగ్రేస్ నాయకులు తరలివెళ్ళారు.

## ఘనంగా పూర్ణాహుతి, చక్రతీర్థం..రథోత్సవం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో సోమవారం పూర్ణాహుతి, చక్రతీర్థస్నానం ఘనంగా జరిగింది. శ్రీశివరామకోటి జపయజ్ఞ సర్వాధ్యక్షులు శ్రీసదానందయోగీశ్వరులు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. హరేరామ నామ సప్తాహం ముగింపు, యజ్ఞపూజ, సాముహిక గీతా హవనం, ఆశీర్వాద ప్రసంగాలు, పూర్ణాహుతి, స్వామి పుష్పయాగోత్సవం ఘనంగా జరిగింది. ఆదివారం శ్రీరాధాకృష్ణులలీలా కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వెంకటేశ్వరస్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. బాలాజీనగర్‌లో కరీంగూడ మీదుగా పలు వీధుల్లో రథంపై స్వామిని ఊరేగించారు. శ్రీభగవద్గీతా భక్త సమాజం సభ్యులు, కళాకారుల కోలాటం, భక్తుల గోవింద నామస్మరణ మధ్య స్వామి రథం సాగింది. గత నెల 28 నుంచి ఇక్కడ జరుగుతున్న బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిసాయి. సోయవారం చివరి రోజు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుపునూరి చంద్రశేఖర్, సోదరులు కేదారేశ్వర్, వెంకటేశ్‌ల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. శ్రీసదానందయోగీశ్వరులు, వెంకట్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, ఆత్మారాం, బచ్చు ప్రమోద్‌గుప్త, సురేశ్‌యాదవ్, శ్రీభగవద్గీతాభక్తసమాజం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



గీతామందిర్‌లో చక్రతీర్థం, పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు (వెంకటేశ్వరస్వామి రథోత్సవం)

## అట్టహాసంగా ప్రారంభమైన పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమం

**బషీరాబాద్,డిసెంబరు 5,ప్రభాతవార్త:**

తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సోమవారం నాడు శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర ఆలయం నుండి పలె పల్లెకు పైలెట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అంతకుముందు శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అక్కడి నుండి మైల్వార్ తాండకు వెళ్ళి పలు శాఖల అధికారులతో కలిసి తాండ వాసులతో సమావేశం ఏర్పాటు చేసి గిరిజనుల సమస్య లు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ పోడు భూముల సమస్యల గురించి పేర్కొన్నారు.ఈ విషయంపై స్థానిక తాహశీల్దార్ వెంకటస్వామితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను త్వరగా తీర్చాలని అదేశించారు.అనంతరం మైల్వార్ గ్రామాన్ని చేరుకుని రచ్చబండపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.బషీరాబాద్ మండలం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదూపా యాల కల్పనకు ప్రాధాన్యమిస్తూ గ్రామాలల్లో సైడ్ డ్రైయిన్లు,సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చే స్తుందని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కెటిఆర్, సబితా ఇంద్రారెడ్డి,ఎంపి రంజిత్ రెడ్డి సహాకారంతో తాండూరుకు అధిక నిధులు మంజూరు అయ్యాయాని తెలిపారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు,రైతు బందు, రైతు బీమా లాంటి పథకాలతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రం థాల య సంస్థ చైర్మన్ రాజు గౌడ్,మండల అధ్యక్షులు రాము నాయక్, పి.ఎ.సి.ఎస్.చైర్మన్ వెంకట్రాం రెడ్డి, నాయకులు నర్సి రెడ్డి, గోపాల్ రెడ్డి,సికిందర్ ఖాన్ ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## శివాజీ విగ్రహ ఏర్పాటుకు ఎంపిపి శంకుస్థాపన

**ఘట్‌కేసర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం మర్రిపల్లిగూడ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, బిజెపి నాయకులు, యూత్ సభ్యులు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చిలుగూరి మంగమ్మ, ఉపసర్పంచ్ మాయ నరేశ్, కేంద్రీయ చలనచిత్ర ధృవీకరణ సంస్థ (ఎన్‌బిఎఫ్‌సీ) సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బిజెపి మండల శాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, వార్డుసభ్యురాలు లత వెంకటేశ్, సాయికుమార్, ఆనంద్, గ్రామ బిజెపి అధ్యక్షులు భాస్కర్‌గౌడ్, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, రవి, జంగయ్య, కొండల్ తదితరులు పాల్గొన్నారు.